# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 241 (కాంప్లిమెంటరీ కాపీ) 18-5 - 2024 పేజీలు : 14

Digital Edition



# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 241 (కాంప్లిమెంటరీ కాపీ) 18-5 - 2024 పేజీలు : 14

Digital Edition


# రుణమాఫీయే అజెండా!

**నేటి కేబినెట్ భేటీలో దీనిపైనే ప్రధాన చర్చ**
**నిధుల సమీకరణపై చర్చించనున్న మంత్రివర్గం**
**అజెండాలో ఏపీతో విభజన సమస్యలు**
**మార్కెట్ విలువలు.. రిజిస్ట్రేషన్ చార్జీల సవరణ**
**ధాన్యం కొనుగోళ్లు.. వానాకాలం పంట విధానం**
**విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారాల పంపిణీ**
**కేబినెట్ సమావేశం నిర్వహణకు ఈసీకి లేఖ**



హైదరాబాద్, మే 17:

ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట రుణాలను ఆగస్టు 15 లోపు మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇందుకోసం ఆదాయ మార్గాలను అన్వేషిస్తోంది. రుణమాఫీ అంశమే ప్రధాన ఎజెండాగా శనివారం రాష్ట్ర మంత్రిమండలి సమావేశమవుతోంది. ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో మధ్యాహ్నం కేబినెట్ భేటీ ప్రారంభం కానుంది. అయితే రాష్ట్రంలో ఇప్పటికీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. పార్లమెంటు ఎన్నికలు ముగిసినా.. కౌంటింగ్ ప్రక్రియ మిగిలే ఉన్నందున కేబినెట్‌లో ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడానికి వీలుండదు. అందుకే మంత్రివర్గ సమావేశ నిర్వహణకు అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. అనుమతి రావడం లాంఛనమేనని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, కేబినెట్ సమావేశంలో ప్రధానంగా రుణమాఫీ పథకంతోపాటు విభజన సమస్యలు, రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంపు డ్యూటీల సవరణ, ఆదాయ వనరుల సమీకరణ, ధాన్యం కొనుగోళ్ల పురోగతి, వానాకాలం పంట ప్రణాళిక, మేడిగడ్డ బ్యారేజీపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదిక, విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాల పంపిణీ, వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక తదితర అంశాలు చర్చకు రానున్నాయి.




# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 241 (కాంప్లిమెంటరీ కాపీ) 18-5 - 2024 పేజీలు : 14

Digital Edition


# రుణమాఫీయే అజెండా!

**నేటి కేబినెట్ భేటీలో దీనిపైనే ప్రధాన చర్చ**
**నిధుల సమీకరణపై చర్చించనున్న మంత్రివర్గం**
**అజెండాలో ఏపీతో విభజన సమస్యలు**
**మార్కెట్ విలువలు.. రిజిస్ట్రేషన్ చార్జీల సవరణ**
**ధాన్యం కొనుగోళ్లు.. వానాకాలం పంట విధానం**
**విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారాల పంపిణీ**
**కేబినెట్ సమావేశం నిర్వహణకు ఈసీకి లేఖ**



హైదరాబాద్, మే 17:

ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట రుణాలను ఆగస్టు 15 లోపు మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇందుకోసం ఆదాయ మార్గాలను అన్వేషిస్తోంది. రుణమాఫీ అంశమే ప్రధాన ఎజెండాగా శనివారం రాష్ట్ర మంత్రిమండలి సమావేశమవుతోంది. ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో మధ్యాహ్నం కేబినెట్ భేటీ ప్రారంభం కానుంది. అయితే రాష్ట్రంలో ఇప్పటికీ ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. పార్లమెంటు ఎన్నికలు ముగిసినా.. కౌంటింగ్ ప్రక్రియ మిగిలే ఉన్నందున కేబినెట్‌లో ఎలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడానికి వీలుండదు. అందుకే మంత్రివర్గ సమావేశ నిర్వహణకు అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసింది.అనుమతి రావడం లాంఛనమేనని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, కేబినెట్ సమావేశంలో ప్రధానంగా రుణమాఫీ పథకంతోపాటు విభజన సమస్యలు, రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలు, రిజిస్ట్రేషన్ చార్జీలు, స్టాంపు డ్యూటీల సవరణ, ఆదాయ వనరుల సమీకరణ, ధాన్యం కొనుగోళ్ల పురోగతి, వానాకాలం పంట ప్రణాళిక, మేడిగడ్డ బ్యారేజీపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదిక, విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాల పంపిణీ, వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక తదితర అంశాలు చర్చకు రానున్నాయి.



### రేవంత్ రెడ్డి అధ్యక్షతన

## తెలంగాణ కేబినెట్ భేటీ

అవతరణ దినోత్సవం, విభజన చట్టంలోని పెండింగ్ అంశాలు, ధాన్యం కొనుగోళ్లు, రుణమాఫీపై చర్చించే అవకాశం
తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్ అంశాలపై సమగ్ర నివేదిక కోసం
ఇప్పటికే సీఎం ఆదేశాలురుణమాఫీకి అవసరమైన నిధుల సమీకరణపై చర్చించే అవకాశం.. వివరాలు 2లో

## సర్కారు డైలమా..?

స్థానిక సమరంపై తర్జనభర్జన




స్థానిక సమరంపై తర్జనభర్జన
- కీలకం కానున్న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు
- అనుకూలంగా రాకుంటే..ప్రత్యేక అధికారుల పాలన పొడిగింపు?
- దీనిపై క్యాబినెట్‌లోనూ చర్చించే అవకాశం
-అలర్ట్‌గా ఉండాలంటూ శ్రేణులకు టీపీసీసీ ఆదేశం
- తెరపైకి బీసీ కుల గణన అంశం

హైదరాబాద్:

స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకెళ్లాలా? వెనకడుగు వేయాలా? అనే దానిపై రాష్ట్ర సర్కారు డైలమాలో పడింది. లోక్‌సభ ఫలితాల అనంతరం రేవంత్‌రెడ్డి సర్కారు నిర్ణయం తీసుకుకోవచ్చేనే చర్చ నడుస్తున్నది. వివరాలు 2లో




# అన్నదాత... కన్నీటి గోస

- తడిసిన ధాన్యం.. కొనని వైనం
- తేమ పేరిట అదనపు తూకం
- రవాణా కోసం అదనపు వసూళ్లు
- ముంచుకొస్తున్న ఖరీఫ్ సీజన్
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతుల ఆందోళన

ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఎండింది. పండిన కొంత ధాన్యాన్ని కల్లాల్లో పోస్తే కొనే దిక్కులేక వర్షాలకు తడిసిపోతుంది. తేమ, రంగుమారి, మొలకొచ్చిందంటూ మద్దతు ధర ఇవ్వట్లేదు. ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్నా యాసంగి ధాన్యం అమ్ముడుపోక ఇబ్బందులు పడుతున్న అన్నదాత కన్నీటి గోస ఎవరికీ పట్టట్లేదు.

తరచూ వర్షాలు కురుస్తుండటంతో ధాన్యం తడిసి మొలకెత్తుతోంది. ఆరబోసి అమ్ముదామనే లోపే మళ్లీ వర్షం పడి తడుస్తుండటంతో నెలల తరబడి మార్కెట్‌లోనే మగ్గుతోంది. తేమ, రంగుమారిందని, మొలకొచ్చిందని కొనడం లేదు. మరో పక్క అదనపు తూకమేసి దోచుకుంటున్నారు. కాంటా వేసిన బస్తాల్ని మిల్లుకు తరలించేందుకు రవాణా చార్జీల పేర వసూళ్లకు పాల్పడుతున్నారు.

మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి పంట 7 లక్షల ఎకరాల వరకు సాగైంది. సంగారెడ్డి జిల్లాలో 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇప్పటి వరకు కేవలం 55,891 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నే కొనుగోలు చేశారు. మిగతా ధాన్యమంతా మార్కెట్లలోనే మగ్గుతున్నది. సిద్దిపేట జిల్లాలో గతేడాది ఇదే యాసంగి సీజన్‌లో 2,73,339 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. వివరాలు 2లో

# భూములవిలువలు రెట్టింపు..

**ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువ కొన్నిచోట్ల 100% వరకు పెంచే అవకాశం**
**పొలాలు, ప్లాట్లు, నివాస, వాణిజ్య భవనాలకు వర్తింపు**
**2022లోనూ వంద శాతం దాకా పెంచిన సర్కారు.. మరీ తక్కువ ధరలున్న చోట్ల భారీగా పెంపు**
**జిల్లా, డివిజన్, మండలాల వారీగా పెంపు కమిటీలు.. హెచ్ఎండీఏ పరిధిలో భారీగా పెరిగే చాన్స్**

హైదరాబాద్ మే 17:

రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ విలువల పెంపుపై అధికారుల స్థాయిలో కసరత్తు ప్రారంభమైంది. పెంపునకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో భూములు, భవనాలు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువ ఎంత పెరుగుతుందనే విషయమై రియల్ ఎస్టేట్ వర్గాల్లో కూడా చర్చ మొదలైంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ విలువలను 50 నుంచి 100 శాతం వరకు పెంచే అవకాశం ఉంది. బహిరంగ మార్కెట్ విలువకు, రిజిస్ట్రేషన్ విలువకు మధ్య వ్యత్యాసాలను శాస్త్రీయంగా పరిశీలించి, ఎంత శాతం పెంచాలన్న దానిపై ఒక అంచనాకు రానున్నారు. మార్కెట్ విలువకు, రిజిస్ట్రేషన్ విలువకు భారీ వ్యత్యాసం ఉన్నచోట వంద శాతానికి మించి కూడా పెంచాలనే అభిప్రాయంతో అధికారులు ఉన్నట్లు సమాచారం.



వివరాలు 2లో



### తెలంగాణలో యుద్ధం

## ఇంకా మిగిలే ఉంది: కేసీఆర్ వ్యాఖ్య

-కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్న కేసీఆర్ఉద్యమ శక్తులను మరోసారి పునరేకీకరణ చేసి కార్యక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్టు వెల్లడికాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్న కేసీఆర్తెలంగాణలో యుద్ధం ఇంకా మిగిలే ఉందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. వివరాలు 2లో

## అన్నదాత.. కన్నీటి గోస

- తడిసిన ధాన్యం.. కొనని వైనం
- తేమ పేరిట అదనపు తూకం
- రవాణా కోసం అదనపు వసూళ్లు
- ముంచుకొస్తున్న ఖరీఫ్ సీజన్
- ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతుల ఆందోళన

ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఎండింది. పండిన కొంత ధాన్యాన్ని కల్లాల్లో పోస్తే కొనే దిక్కులేక వర్షాలకు తడిసిపోతుంది. తేమ, రంగుమారి, మొలకొచ్చిందంటూ మద్దతు ధర ఇవ్వట్లేదు. ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్నా యాసంగి ధాన్యం అమ్ముడుపోక ఇబ్బందులు పడుతున్న అన్నదాత కన్నీటి గోస ఎవరికీ పట్టట్లేదు.

తరచూ వర్షాలు కురుస్తుండటంతో ధాన్యం తడిసి మొలకెత్తుతోంది. ఆరబోసి అమ్ముదామనే లోపే మళ్లీ వర్షం పడి తడుస్తుండటంతో నెలల తరబడి మార్కెట్‌లోనే మగ్గుతోంది. తేమ, రంగుమారిందని, మొలకొచ్చిందని కొనడం లేదు. మరో పక్క అదనపు తూకమేసి దోచుకుంటున్నారు. కాంటా వేసిన బస్తాల్ని మిల్లుకు తరలించేందుకు రవాణా చార్జీల పేర వసూళ్లకు పాల్పడుతున్నారు.

మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి పంట 7 లక్షల ఎకరాల వరకు సాగైంది. సంగారెడ్డి జిల్లాలో 1.80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇప్పటి వరకు కేవలం 55,891 మెట్రిక్ టన్నుల ధాన్యాన్నే కొనుగోలు చేశారు. మిగతా ధాన్యమంతా మార్కెట్లలోనే మగ్గుతున్నది. సిద్దిపేట జిల్లాలో గతేడాది ఇదే యాసంగి సీజన్‌లో 2,73,339 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ యాసంగి సీజన్‌లో మాత్రం 1,25,878 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేశారు. మెదక్ జిల్లాలో వరి సాగు ఆలస్యమైంది. పూర్తిగా నీటిపారుదల వనరులపై ఆధారపడి వరి సాగవడంతో ఆలస్యంగా కోతలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 400 కొనుగోలు కేంద్రాల్లోనూ ధాన్యం రాసులు కుప్పలు కుప్పలుగా మిగిలిపోయాయి. 3.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వస్తే సగం కూడా కాంటా వేయలేదు. మూడు జిల్లాల్లోనూ కరువు పరిస్థితుల వల్ల సాగునీటి ఎద్దడి ఏర్పడింది. దాంతో వరిపైర్లు ఎండిపోయి నష్టమేర్పడింది. పంట కోత దశలో అకాల వర్షాలు పడి కొంత దెబ్బతిన్నది. నష్టపోగా మిగిలిన పైర్లను కోసి ధాన్యాన్ని మార్కెట్‌లో పోసిన రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. వర్షాలకు ధాన్యం తడుస్తుండటంతో రాసుల కింద వడ్లు మొలకెత్తిపోతున్నాయి. ఒక్కో రైతు నెల రోజులకు పైగా మార్కెట్‌లోనే పడిగాపులు కాయాల్సి వస్తుంది. ధాన్యం కాంటా వేసేందుకు టోకెట్ పద్ధతి అనుసరిస్తున్నారు. ఒక రైతు ధాన్యం కాంటా వేయడమే కాకుండా ఆ బస్తాల్ని మిల్లులకు తరలించాలి. సరిపడా లారీలు లేకపోవడంతో మార్కెట్లలో ధాన్యం బస్తాలు పేరుకుపోయి కాంటాలు నిలిచిపోతున్నాయి.

తేమ పేర అదనపు తూకం

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్, డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్, సాధారణ రకం రెండు కేటగిరీలుగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తారు. యాసంగి ధాన్యంలో తేమ శాతం చాలా తక్కువ ఉంటుంది. కానీ.. గత నెలలో కోతలు షురూ అయ్యింది మొదలు ప్రస్తుతం వరకు తరచూ వర్షాలు కురుస్తుండటంతో ఆరబోసిన ధాన్యం తడుస్తోంది. దాంతో కాంటా వేసే సమయంలో మార్కెట్ నిర్వాహకులు అదనపు తూకం వేస్తున్నారు. 40 కిలోల చొప్పున ఒక్కో బస్తా తూకం వేయాలి. గోనె సంచి బరువు 600 గ్రాములు ఉంటుంది. అది కలుపుకుని 41 కిలోల చొప్పున కాంటా వేస్తారు. కానీ.. ప్రస్తుతం మార్కెట్లలో 43 నుంచి 44 కిలోల వరకు తూకం వేస్తున్నారు. ఒక్కో బస్తాకు 3 కిలోలు అదనంగా తూకం వేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మిల్లు పాయింట్ వద్ద లారీ లోడ్ ధాన్యాన్ని తూకం వేస్తే శాటేజీ వస్తుందనే నెపంతో రైతుల ధాన్యాన్ని అదనంగా తూకం వేసి మిల్లర్లు, అధికారులు, మార్కెట్ నిర్వాహకులు దోపిడీకి పాల్పడుతున్న పరిస్థితి ఉంది.

రవాణా చార్జీల పేర రైతు నుంచి రూ.2 వేలు వసూళ్లు

కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం పోశాక సీరియల్‌ను బట్టి టోకెన్ ఇస్తారు. ఆ సీరియల్ వచ్చాకనే ధాన్యం కాంటా వేస్తారు. అయితే ధాన్యం కాంటా వేశాక బస్తాల్ని లారీల్లో లోడ్ చేసి మిల్లు పాయింట్‌కు తరలించాలి. అయితే లారీలు సరిపడా లేకపోవడం, మిల్లర్లు స్థలం లేదనే నెపంతో లారీల్లో వచ్చే ధాన్యాన్ని దిగుమతి చేసుకోకపోవడం, హమాలీల కొరత చూపడం వల్ల మార్కెట్‌లో తూకం వేసిన బస్తాలు పేరుకుపోతున్నాయి. కాంటా వేసిన బస్తాల్ని రవాణా చేశాకనే మిగతా రైతుల ధాన్యాన్ని కాంటా వేస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. మిల్లు పాయింట్ వద్ద వెంట వెంటనే అన్‌లోడ్ కాకపోవడంతో లారీలు అక్కడే ఆగిపోతున్నాయి. దీంతో లారీలకు రవాణా ఖర్చుల కోసమని ఒక్కో రైతు నుంచి వెయ్యి, రెండు వేలు వసూలు చేస్తున్నారు. రైతులు డబ్బులు ఇవ్వకపోతే కాంటా వేయట్లేదు. కాంటా వేసినా ఆ ధాన్యాన్ని మిల్లుకు ఎగుమతి చేయకుండా వదిలేస్తున్నారు. కాంటా వేసిన ధాన్యం మిల్ పాయింట్‌కు చేరకపోతే రైతుకు ఆన్‌లైన్ పద్ధతిలో డబ్బుల చెల్లింపులు జరగవు. దీంతో రైతులు భారమైనప్పటికీ రవాణా చార్జీలు ఇస్తున్నారు. మరో పక్క క్వింటాల్ ధాన్యం కాంటా వేసి లోడ్ చేసినందుకు రూ.45 రైతుల నుంచే వసులు చేస్తున్నారు. ఆ డబ్బుల్ని రైతు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయాల్సి ఉన్నా ఎవ్వరికీ ఇవ్వట్లేదు.

మార్కెట్‌లో మూలుగుతున్న ధాన్యం రాశులు

సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు మూలుగుతున్నాయి. ఈ నెల 12, 16న మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో వర్షం పడింది. ఈదులు గాలులు వీచాయి. దీంతో మార్కెట్లలో పోసిన ధాన్యం రాసులు తడిసిపోయాయి. పైన కప్పిన పట్టాలు గాలులకు కొట్టుకపోవడం, వరద నీరంతా రాసుల కింద చేరడంతో ధాన్యం తడిసిపోయింది. కల్లాల వద్ద రైతులు ధాన్యం తడవకుండా అనేక తిప్పలు పడాల్సి వస్తోంది. మెదక్, పాపన్నపేట, టేక్మాల్, హవేళీఘన్‌పూర్, చిలిపిచేడు, కొల్చారం, శంకరంపేట, నిజాంపేట, రామాయంపేట, నార్సింగ్, హత్నూర, సంగారెడ్డి, పుల్కల్, జోగిపేట, నారాయణఖేడ్, వట్‌పల్లి, కోహీర్, సదాశివపేట వంటి ప్రాంతాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు రోడ్లెక్కి ధర్నాలు చేస్తున్నారు. కాంటా వేసిన ధాన్యం బస్తాల్ని మిల్లుకు రవాణా చేయాలని కోరుతూ చిలిపిచెడు ప్రాంత రైతులు రోడ్డుపై ఆందోళన చేయడంతో ఆ మండలానికి అదనంగా పది లారీలను ఏర్పాటు చేశార.

నెల రోజులైంది కాంటా కాలే: రాజుగౌడ్, రైతు మల్కాపురం

హత్నూర మండలంలోని మల్కాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో 300 క్వింటాళ్ల ధాన్యం పోసి నెల రోజులైంది. ఇంత వరకు సీరియల్ రాలేదని కాంటా వేయలేదు. మార్కెట్‌లో పోసిన ధాన్యం చుట్టూ వర్షం నీరు చేరి తడుస్తోంది. కింద భాగమంతా మొలకొస్తుంది. కాంటా వేసిన ధాన్యాన్ని తరలించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. లారీల్లేవని, హమాలీల్లేరని, మిల్లర్లు దించుకోవడంలేదని చెప్పడం తప్ప ధాన్యం కాంటా వేస్తున్న పరిస్థితి లేదు. వర్షాలు ఇట్లనే కురిస్తే మొత్తం మొలకొచ్చి నష్టపోవాల్సి వస్తది. వానలు పడుతుంటే కంటికి నిద్ర కరువైంది.

## తెలంగాణలో యుద్ధం ఇంకా మిగిలే ఉంది: కేసీఆర్ వ్యాఖ్య

–కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్న కేసీఆర్

ఉద్యమ శక్తులను మరోసారి పునరేకీకరణ చేసి కార్యక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్టు వెల్లడికాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్న కేసీఆర్

తెలంగాణలో యుద్ధం ఇంకా మిగిలే ఉందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రాజకీయ, సామాజిక అంశాల్లో వచ్చిన మార్పులు, రాష్ట్ర ప్రగతి తదితర అంశాలపై తెలంగాణ ఉద్యమకారుడు గోసుల శ్రీనివాస్ యాదవ్ ఎడిటోరియల్ వ్యాసాలతో రూపకల్పన చేసిన 'సన్ ఆఫ్ ద సాయిల్' (భూమి పుత్రుడు) పుస్తకాన్ని కేసీఆర్ శుక్రవారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ... కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలన్నారు. ఉద్యమ శక్తులను మరోసారి పునరేకీకరణ చేసి కార్యక్షేత్రానికి రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు.

తెలంగాణ మలిదశ ఉద్యమంలో భావవ్యాప్తితో ఉద్యమం ఉద్ధృతమైందన్నారు. మరోసారి కవులు, కళాకారులు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం తిరోగమనదిశగా తీసుకెళుతోందన్నారు. కర్షకులు, కార్మికులు, నిరుద్యోగులు వివిధ వర్గాలు కాంగ్రెస్ పాలనలో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల తెలంగాణలో ప్రజలకు చిన్న ఇబ్బంది కలగకుండా పాలన చేశామన్నారు.

ఈ సందర్భంగా 'సన్ ఆఫ్ సాయిల్' పుస్తక రచయిత గోసుల శ్రీనివాస్ యాదవ్‌ను కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ ప్రగతిని సాధారణ శైలిలో, ప్రజలకు అర్థమయ్యేలా వివరించారన్నారు. త్వరలో ఉద్యమ రచయితలతో ఒక సమావేశం పెట్టుకుందామని, రచయితలకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని, రచయితలు ప్రజల పక్షాన ఉండాలని పిలుపునిచ్చారు.




## స్థానిక సమరంపై తర్జనభర్జన

- కీలకం కానున్న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు
- అనుకూలంగా రాకుంటే..ప్రత్యేక అధికారుల పాలన పొడిగింపు?
- దీనిపై క్యాబినెట్‌లోనూ చర్చించే అవకాశం
- అలర్ట్‌గా ఉండాలంటూ శ్రేణులకు టీపీసీసీ ఆదేశం
- తెరపైకి బీసీ కుల గణన అంశం

హైదరాబాద్:

స్థానిక సంస్థల ఎన్నికలపై ముందుకెళ్లాలా? వెనకడుగు వేయాలా? అనే దానిపై రాష్ట్ర సర్కారు డైలమాలో పడింది. లోక్‌సభ ఫలితాల అనంతరం రేవంత్‌రెడ్డి సర్కారు నిర్ణయం తీసుకుకోవచ్చేనే చర్చ నడుస్తున్నది. లోక్‌సభ ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా వస్తే వెంటనే స్థానిక సమరానికి వెళ్లే సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ క్రాస్ ఓటింగ్‌తో ఒకవేళ బీజేపీకి ఎంపీ సీట్లు పెరిగితే మరికొంత కాలం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన పొడించే అవకాశముందనే ప్రచారం జరుగుతున్నది. స్థానిక ఎన్నికలను నిర్వహించాలా? మరికొంత కాలం ప్రత్యేక అధికారుల పాలన పొడిగించాలా? అనే అంశంపైనా శనివారం జరిగే రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో చర్చ జరిగే అవకాశముందని తెలుస్తోంది. వాస్తవానికి రాష్ట్రంలో ఆగస్టు మొదటి వారం కల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తికావాలి. అయితే, లోక్‌సభ, ఆ వెంటనే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో మరికొంత ఆలస్యం అయ్యే అవకాశాలున్నాయి. కాగా, రాష్ట్రంలో కులగణన చేసి ఎన్నికలకు వెళ్తే బీసీ రిజర్వేషన్లు పెరిగే అవకాశముందనీ, ఆ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే డిమాండ్ రాష్ట్రంలో బలంగా వినిపిస్తున్నది. ఒకవేళ లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకుంటే బీసీ కులగణన అంశాన్ని తెరపైకి తెచ్చి మరింత కాలం స్థానిక ఎన్నికలను వాయిదా వేసే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందనే చర్చ నడుస్తున్నది. ఆ గ్యాపులో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, కొత్త రేషన్‌కార్డుల జారీ, తదితర ప్రజాకర్షణ పథకాలు అమలు చేసిన తర్వాత రాష్ట్ర సర్కారు ఎన్నికలకు వెళ్లే సూచనలున్నాయి. రిజర్వేషన్లతో పాటు పథకాల అమలు పెంపు ద్వారా స్థానికపోరులో లబ్ది పొందే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఆ పార్టీకి అనుకూల ఫలితాలు వస్తే జూలైలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిగే సూచనలున్నాయి. అయితే, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చునీ, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం హార్డ్‌కోర్‌గా పనిచేసిన స్థానిక నాయకులను గుర్తించి ప్రోత్సహిస్తూ వారిని ఎన్నికలకు సన్నద్ధం చేయాలని టీపీసీసీ ఇప్పటికే రాష్ట్ర శ్రేణులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అనేది లోక్‌సభ ఎన్నికల ఫలితాలపైనే ఆధారపడి ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా అంతర్గతంగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించినట్టు సమాచారం. ఎన్నికలు జూలైలోనే నిర్వహిస్తే గత ఎన్నికల్లో అనుసరించిన మాదిరిగానే పాత రిజర్వేషన్లనే కొనసాగించే అవకాశముంది.

## భూములవిలువలు రెట్టింపు..

**ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువ కొన్నిచోట్ల 100% వరకు పెంచే అవకాశం**

**పొలాలు, ప్లాట్లు, నివాస, వాణిజ్య భవనాలకు వర్తింపు**

**2022లోనూ వంద శాతం దాకా పెంచిన సర్కారు.. మరీ తక్కువ ధరలున్న చోట్ల భారీగా పెంపు**

**జిల్లా, డివిజన్, మండలాల వారీగా పెంపు కమిటీలు.. హెచ్ఎండీఏ పరిధిలో భారీగా పెరిగే చాన్స్**

హైదరాబాద్ మే 17:

రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ విలువల పెంపుపై అధికారుల స్థాయిలో కసరత్తు ప్రారంభమైంది. పెంపునకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో భూములు, భవనాలు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువ ఎంత పెరుగుతుందనే విషయమై రియల్ ఎస్టేట్ వర్గాల్లో కూడా చర్చ మొదలైంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ విలువలను 50 నుంచి 100 శాతం వరకు పెంచే అవకాశం ఉంది. బహిరంగ మార్కెట్ విలువకు, రిజిస్ట్రేషన్ విలువకు మధ్య వ్యత్యాసాలను శాస్త్రీయంగా పరిశీలించి, ఎంత శాతం పెంచాలన్న దానిపై ఒక అంచనాకు రానున్నారు. మార్కెట్ విలువకు, రిజిస్ట్రేషన్ విలువకు భారీ వ్యత్యాసం ఉన్నచోట వంద శాతానికి మించి కూడా పెంచాలనే అభిప్రాయంతో అధికారులు ఉన్నట్లు సమాచారం.

రాష్ట్రంలో 2021, 2022 సంవత్సరాల్లో వరుసగా రెండుసార్లు భూముల రిజిస్ట్రేషన్ విలువలను పెంచారు. ఆ తర్వాత 2023లో ఎన్నికల సంవత్సరం కావడంతో పెంచలేదు. 2021 జులై 22న పెంచినపుడు 30 నుంచి 50 శాతం వరకు పెంపుదల ఉంది. ఆ తరువాత 2022 ఫిబ్రవరి 1న పెంచినపుడు మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లో కూడా భూముల రిజిస్ట్రేషన్ ధరలు 100–150 శాతం మేర పెరిగాయి. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి రాష్ట్ర ఖజానాకు 2023–24లో సుమారు 15 వేల కోట్ల ఆదాయం వచ్చింది. ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువలను సవరిస్తే ఆదాయం మరో రూ.2000 వేల కోట్ల వరకు పెంచుకోవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. 2021–22లో పెంచినపుడు రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.12,370 కోట్లకు పెరిగింది. అంతకుముందు కరోనా విపత్తును ఎదుర్కొన్న సంవత్సరం వచ్చిన ఆదాయం రూ.5,200 కోట్లు. 2021లో ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువలతో పాటు స్టాంప్స్ డ్యూటీని కూడా 1.5 శాతం పెంచారు. ఇప్పుడు ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువలను మాత్రమే సవరించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువలను పెంచడానికి ప్రభుత్వానికి ఒక పద్ధతి ఉంది. ప్రతి జిల్లాలో అదనపు కలెక్టర్, ఆర్డీఓ అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేస్తారు.

పట్టణాల్లో జేసీ(అదనపు కలెక్టర్), గ్రామీణ ప్రాంతంలో ఆర్డీఓ అధ్వర్యంలో ఈ కమిటీలు పని చేస్తాయి. రాష్ట్ర స్థాయి సలహా కమిటీలో ఛైర్మన్‌గా కమిషనర్, సభ్యులుగా భూ ఆదాయ కమిషనర్, కన్వీనర్‌గా రిజిస్ట్రేషన్ల విభాగం జాయింట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఉంటారు. పట్టణ ప్రాంతాల కమిటీలో ఛైర్మన్‌గా జాయింట్ కలెక్టర్, సభ్యులుగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, పట్టణాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు, సంబంధిత మున్సిపల్ కమిషనర్, కమిటీ కన్వీనర్‌గా సబ్ రిజిస్ట్రారు ఉంటారు. గ్రామీణ ప్రాంతాల కమిటీలో ఛైర్మన్‌గా ఆర్డీవో, సభ్యులుగా ఎమ్మార్వో, ఎండీవో, జిల్లా రిజిస్ట్రార్, ఆడిట్ సబ్ రిజిస్ట్రార్, కమిటీ కన్వీనర్‌గా సంబంధిత సబ్ రిజిస్ట్రార్ ఉంటారు. కంటోన్మెంట్ ప్రాంతాలకు కూడా కమిటీలు ఉంటాయి. కమిటీలు తమ పరిధిలో వ్యవసాయ భూములు, స్థలాలు, అపార్ట్‌మెంట్ల బహిరంగ మార్కెట్ విలువలను, ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ విలువలను పరిశీలిస్తాయి. రెండింటి మధ్య అంతరం తక్కువగా ఉన్నచోట తక్కువ పెంపును సూచిస్తారు. ఎక్కువగా ఉన్నచోట భారీగా పెంపును సిఫార్సు చేస్తారు. వీటిని వీటిని ప్రభుత్వం ఉన్నత స్థాయిలో పరిశీలించి, సవరింపుపై తుది నిర్ణయాన్ని తీసుకుంటుంది. రాష్ట్రస్థాయి కమిటీల సిఫార్సుల వివరాలు వచ్చిన తర్వాత ఎంత పెంచాలనే దానిమీద ప్రతిపాదనలు రూపొందిస్తారు. వాటిని ప్రభుత్వం ముందు పెడతారు. రాష్ట్ర ప్రజల మీద పడే భారం, తన ఆదాయ అవసరాలను బేరీజు వేసుకొని ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది.

### భారీగానే వ్యత్యాసం

రాష్ట్రంలో భూముల ధరల్లో బహిరంగా మార్కెట్‌కు, రిజిస్ట్రేషన్ ఛార్జీలకు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నమాట నిజమే. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామంలో ఎకర భూమి సుమారు రూ.3 కోట్లకు పైగానే పలుకుతోంది. రిజిస్ట్రేషన్ విలువ చూస్తే రూ.60.90 లక్షలు ఉంది. చేవెళ్ల మండల కేంద్రంలో ఎకరం భూమి బహిరంగ మార్కెట్‌లో రూ.2 కోట్లకు పైగా ఉంది. రిజిస్ట్రేషన్ విలువ రూ.42 లక్షలు. వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలో ఎకరం ధర రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం రూ.3.75 లక్షలు ఉంటే బహిరంగ మార్కెట్‌లో కోటిన్నరకు పైగా ?పలుకుతోంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మండలంలో రిజిస్ట్రేషన్ విలువ ఎకరం రూ.3.77 కోట్లు ఉంటే బహిరంగ మార్కెట్‌లో రూ.10 కోట్లకు పైగానే ఉంది. ఇలాంటి ప్రాంతాల్లో వంద శాతం పెంచే అవకాశాలు ఉన్నాయి. జూబ్లీహిల్స్‌లో గజం విలువ 3 లక్షలు ఉంటే మార్కెట్ విలువ రూ.90 వేలుగా ఉంది. ఇలాంటి చోట్ల 50 శాతంమేర పెంచే అవకాశాలు ఉన్నాయి. బహిరంగ మార్కెట్ విలువలో రిజిస్ట్రేషన్ విలువ సగానికి మించకుండా ఉండేలా రిజిస్ట్రేషన్ విలువలను సవరించాలని నియమం పెట్టుకున్నా కూడా పలుచోట్ల వంద శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

## రేవంత్ రెడ్డి అధ్యక్షతన రేపు తెలంగాణ కేబినెట్ భేటీ



**అవతరణ దినోత్సవం, విభజన చట్టంలోని పెండింగ్ అంశాలు, ధాన్యం కొనుగోళ్లు, రుణమాఫీపై చర్చించే అవకాశం**

**తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్ అంశాలపై సమగ్ర నివేదిక కోసం ఇప్పటికే సీఎం ఆదేశాలురుణమాఫీకి అవసరమైన నిధుల సమీకరణపై చర్చించే అవకాశం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రేపు (శనివారం) కేబినెట్ భేటీ జరగనుంది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం, ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం కింద పెండింగ్‌లో ఉన్న అంశాలు, రాష్ట్రానికి ఆదాయ వనరులు, ధాన్యం కొనుగోళ్లు, రైతు రుణమాఫీ తదితర అంశాలపై ఈ కేబినెట్ భేటీలో చర్చించనున్నారని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య పెండింగ్ అంశాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జూన్ 2వ తేదీ తర్వాత హైదరాబాద్‌లోని ఏపీకి కేటాయించిన భవనాలను అధీనంలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉద్యోగుల బదిలీలు పూర్తి చేయాలన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తానని ప్రకటించినందున... అవసరమైన నిధుల సమీకరణకు ఆదాయ వనరులపై మంత్రివర్గం చర్చించే అవకాశముంది. ఈ మేరకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## ఘనంగా గంగాదేవి బోనాలు



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని పెద్ద చెరువు గట్టు మీద నెలకొన్న గంగాదేవి ఆలయం లో శుక్రవారం గంగపుత్రసంఘం సభ్యులు ఘనంగా బోనాల ఉత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పురోహితులు చెరుకు మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గంగా శివుని కళ్యాణోత్సవం హెూమం నిర్వహించారు. చెరువు లను కాపాడుకోవడమే గంగమ్మ ఉత్సవాల ప్రత్యేకత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రసంఘం అధ్యక్షులు కామని రజనీ కుమార్ కార్యదర్శి హరీశ్ కుమార్ ఉపాధ్యక్షులు చంద్ర ప్రకాశ్ సభ్యులు మాసపేట మల్లయ్య వెంకట్రాజం తెలుగు పండితులు కామని లక్ష్మయ్య సూర్యప్రకాశ్ రాజేశం భూమరాజం కామని నరేశ్ తోపారపు రమేశ్ అరవింద్ ప్రభాస్ మాసపేట రాజ్ కుమార్ చిన్న నర్సయ్య గంగాధర్ మురళి పల్లి కొండ లక్ష్మీ నారాయణ పురోహితులు చెరుకు మధుసూదన్ మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పంటను వెంటనే కొనుగోలు చేయాలని నిరసన ధర్నా



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్:

సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక చౌటుప్పల్ మార్కెట్ యార్డులో ధాన్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలని నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా రైతు సంఘం మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ధర్మయ్య ఇరువురు మాట్లాడుతూ రైతులు దాదాపు నెల15 రోజులనుండి మార్కెట్లో ధాన్యం బోసి పడి కాపులు కాస్తున్నారని రైతులు కొనుగోలు చేయడంలో లారీలు తీసుకొచ్చి ధాన్యం తీసుకుపోవడంలో కాంట చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని నిన్న రాత్రి కురిసినటువంటి వర్షానికి ధాన్యము తడిసి ముద్దయ్ నీళ్లలో అనేక కుప్పలు కొట్టుకుపోయాయని ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకుని మార్కెట్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక నిర్లక్ష్యం వహిస్తే 65 నెంబర్ జాతీయ రహదారి నిర్వచనం చేస్తారని హెచ్చరించారు రైతులు అనేక ఇబ్బందులు పడి పండించినటువంటి పంటను ఎన్ని రోజులు కాపలా ఉన్నారో అదే విధంగా ధాన్యము అమ్మడానికి కూడా అదే విధంగా కాపలా కాయవలసివస్తుందని రైతాంగం ఆవేదన చెందుతున్నారని వారికి సరైన న్యాయం వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిటీ సభ్యులు కరుణాకర్,ఉష్కాగుల శీను బత్తుల దాసు,బావుండ్ల పెల్లి స్వామి,బత్తుల లక్ష్మయ్య కార్యదర్శులు నెల్లికంటి నరసింహ,బొమ్మ కంటికృష్ణ గుణముని రాములు కలకుంట్ల శివకుమార్.

## తీన్మార్ మల్లన్న ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలి.వేముల భారతీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించండి- వేముల భారతీ ప్రతాప్. ప్రశ్నించే గొంతుక.నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి. తన ఛానల్ ద్వారా అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి తప్పు చేసేవారు తన వారైనా ప్రత్యక్ష ఆధారాలతో నిలదీసి ప్రశ్నించే జర్నలిస్ట్ మన తీన్మార్ మల్లన్న ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని తమ తోటి పట్టభద్రులను తీన్మార్ మల్లన్నకు ఓటు వేయాలని అశ్వరావుపేట పట్టణ ఎంపీటీసీ వేముల భారతి ప్రతాప్ అభ్యర్థన చేశారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం నల్గొండ వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించబడడం చాలా సంతోషకరమని ఇందులో భాగంగానే ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులు ప్రజా గొంతుక అయినటువంటి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మనవి చేశారు పట్టభద్రులారా ప్రజాస్వామ్యం బ్రతకాలంటే రాజ్యాంగం అమలులో ఉండాలంటే ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు





### -డా.కోట రాంబాబు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర లోని రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న పఠాన్ జాఫర్ ఖాన్, ఖాదర్ బీ దంపతుల కుమార్తె అఫ్జల్ బీ, మొహమ్మద్ ఖాసీం ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మధిర మండలం నాగవరప్పాడు గ్రామంలో మోదుగు శ్రీనివాసరావు, వెంకటరమణ దంపతుల కుమార్తె, కుమారుడు నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి

### -గోకినపల్లి వెంకటేశ్వర్రావు.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు




జిల్లాలో ఆకాల వర్షంతో పంటలు, పండ్లు, కూరగాయల తోటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు శుక్రవారం వైరాలో విక్రమ్ భవన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ, ఖమ్మం జిల్లాలో 11 మండలాల్లో 548 మంది రైతులకు చెందిన 2000 ఎకరాలలో మామిడి తోటలు,బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయని,అదే విధంగా ఇండ్ల రేకుల షెడ్లు కుప్పకూలాయని, విద్యుత్ తీగలు వేలాడటం వల్ల పశువులు మృతి చెందాయని ఆయన అన్నారు. ఈ అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని,పేదలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మే 19,20 తేదీలలో వైరాలో మిట్టపల్లి ఫంక్షన్ హాల్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు నిర్వహిస్తున్నామని ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. గతితర్కం భౌతిక వాదం అంశాన్ని రవన్న మెమోరియల్ ట్రస్ట్ జిల్లా ట్రెజరర్ ఆళ్ల రామారావు, శ్రమ సరుకు పెట్టుబడి అంశాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రాంచందర్, భారతదేశ చరిత్ర అంశాన్ని అఖిల భారత ప్రకటసేలా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం కృష్ణారెడ్డి, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కార్యకర్తలు ఎలా ఉండాలి అంశాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి గోకినే పల్లి వెంకటేశ్వరరావు బోధిస్తారని తెలిపారు.దని రైతాంగానికి ఎరువులు విత్తనాలు ఎస్సీ ఎస్టీబీసీ రైతులకు ఉచితంగా ఇవ్వాలని, మధ్యతరగతి రైతాంగానికి సబ్సిడీల మీద ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రైతు రుణమాఫీని వెంటనే అమల్లోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివైపుల్లయ్య, పార్టీ వైరా డివిజన కార్యదర్శి కే అర్జున్ రావు, పార్టీ వైరా మండల కార్యదర్శి ఎలదండి బాబు తదితరులు పాల్గొన్నారు.

# సైలెంట్ కిల్లర్ -అధిక రక్తపోటు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు




మీ రక్తపోటును కరెక్ట్ గా నమోదు చేయండి.. కంట్రోల్ లో ఉంచండి!!

ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవించండి

ప్రపంచ రక్తపోటు దినోత్సవము సందర్భంగా మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు ఆధ్వర్యంలో ఎన్ సీడీ క్యాంపులు వెంకటాపురం, మాటూరు గ్రామాలలో నిర్వహించడం జరిగింది.వారికి తగిన మందులు,ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 30 సంవత్సరాల దాటిన అందరూతమ యొక్క బిపి చెక్ చేసుకోవలెను అని

వైద్యులు సూచించిన ప్రకారం మందులు వేసుకోవలెను. సొంత నిర్ణయంతో మందులను వాడరాదు అపరాదు. మన శరీరంలో కాంప్లికేషన్స్ వచ్చేవరకు మనకి బిపి ఉన్నట్లు కూడా తెలియదు.అందుకే సైలెంట్ కిల్లర్ అన్నారు. బిపి అదుపులో ఉండకపోతే గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్, కిడ్నీ జబ్బులు వచ్చే అవకాశం ఉంది.

బ్లడ్ ప్రెషర్ (బీపీ )కంట్రోల్లో ఉంచుకోవలెను. ముఖ్యంగా ప్రజలంతా మంచి సమతుల ఆహారం అంటే, సోడియం తక్కువగా పొటాషియం ఎక్కువగా తీసుకోవాలని ఆహారంలో, రెగ్యులర్ ఎక్సర్సైజ్, స్విమ్మింగ్, నడక,అధిక బరువు ఉంటే తగ్గించుకోవడం, జంక్ ఫుడ్,కూల్ డ్రింక్స్, స్వీట్స్ కు దూరంగా ఉండాలి అని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎహె ఎస్ ఓ శరత్ బాబు హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు ల్యాబ్ టెక్నీషియన్ పుల్లి బాయ్ ఏ ఎన్ యం లు ఆశ కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ పేషెంట్లకు బంపర్ న్యూస్. మందుల ధరలనుభారీగా తగ్గించిన కేంద్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



దేశ వ్యాప్తంగా ఉన్న మధుమేహ, హృదయ సంబంధ వ్యాధిగ్రస్తులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది.ఈ మేరకు ఆ వ్యాధుల బారిన పడిన వారు నిత్యం వాడే 41 రకాల, 6 ఫార్ములేషన్ల ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ ఎన్పీపీఏ ఉత్తర్వుల మేరకు గుండె జబ్బులు, మధుమేహం, దీర్ఘకాలిక నొప్పులు, హృదయ సంబంధిత వ్యాధులు, కాలేయ సమస్యలు, యాంటాసిడ్లు,ఇన్ఫెక్షన్లు,అలర్జీలు, మల్టీవిటమిన్లు, యాంటీబయాటిక్ల మందుల భారీగా తగ్గనున్నాయి. ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టి ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా ఎన్పీపీఏ అధికారులు వెల్లడించారు. ధరలు తగ్గే వాటిల్లో 30 డపాగ్లిఫ్లోజిన్ మెట్ఫార్మిన్ హైడ్రోక్లోరైడ్ ఈ ట్యాబ్లెట్లు బ్లడ్లోని గ్లూకోజ్ తక్కువగా ఉన్నప్పుడు ఉపయోగిస్తారు. వాటి ధర రూ.16గా నిర్ణయించారు. అదేవిధంగా ఆస్తమా, లంగ్స్ సమస్యలకు వాడే బుడెసోనైడ్, ఫార్మోటెరాల్ ఒక డోస్ ధర రూ.6.62కి తగ్గించారు. ఇక మధుమేహం, గుండె జబ్బులు, కాలేయ సమస్య, యాంటీబయాటిక్స్, మల్టీ విటమిన్లు సహా అనేక ఔషధాల ధరను ఎన్పీపీఏ తగ్గించింది.

## కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ లో సత్తా చాటిన కస్తూరి క్రిష్ణ తేజ్






మలేషియాలోని కుమిటేలో బంగారు. కటాలో కాంస్య పతకం గెలుపు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్ లో హైదరాబాద్ కర్మన్ ఘాట్ లోని దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి కస్తూరి క్రిష్ణ తేజ్ సత్తా చాటారు. 20వ అంతర్జాతీయ ఒకినావా గోజుర్యు ఇపోసిటీ కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్-2024 పోటీలు మే 10.11.12 తేదీలో మలేషియా ఇపోసిటీలోని పెరాక్ అరెనా స్టేడియంలో జరిగాయని ఈ పోటీలో విద్యార్థులు ఛాంపియన్ షిప్ గెలుచుకున్నారని ముఖ్యంగా 16 సంవత్సరాలలోపు 50 కేజీల విభాగంలో నాగర్ కర్నూల్ జిల్లా వంగూర్ మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన కస్తూరి రవి,జ్యోతిల కుమారుడు కస్తూరి క్రిష్ణ తేజ్ కుమిటే లో బంగారు. కటాలో కాంస్య పతకం గెలుచుకున్నాడాని షోభుకై అకాడమీ కరాటే చీఫ్ మాస్టర్ కే సామ్యూల్ తెలిపారు. అనంతరం వారి తల్లితండ్రులు మాట్లాడుతూ కొడుకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది కారాటేలో బంగారు పథకం సాధించడం తమకు ఎంతో గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. క్రిష్ణతేజ్ మొదటి నుంచి చదువుతో పాటు క్రీడలో చురుకుగా పాల్గొనేవాడని తల్లితండ్రులు ఉపాధ్యాయుల పట్ల గౌరవంతో ఉండేవాడని పలువురు కొనియాడారు. క్రిష్ణతేజ్ విజయం వెనుక కఠోర శ్రమతో పాటు అతని తల్లితండ్రులు. కోచ్ పాఠశాల యాజమాన్యం ముఖ్యపాత్ర పోసించాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి దేశానికి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మునిసిపల్ అభివృద్ధికి నిధులు కేటాయించండి.

## -ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కోరిన తంగేళ్ల కృష్ణమోహన్.

ప్రజాగొంతుక న్యూస్,/జమ్మికుంట టౌన్

జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను కలిసి మున్సిపల్ సమస్యలపై చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జమ్మికుంట పట్టణ చైర్మన్ తంగేళ్ల కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం హైదరాబాదులో యువ నాయకుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణ మోహన్ 12 వ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలని అలాగే మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో సమస్యలు ఉన్నాయని వాటికి నిధులు కేటాయించి సహకరించాలని ఎమ్మెల్సీ కి తెలియజేసినట్లు కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించాడని తప్పకుండా మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని వెంకట్ తెలిపినట్లు కృష్ణమోహన్ ఈ సందర్భంగా తెలిపారు.



# పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి దక్కేనా

## -త్వరలో కేబినెట్ విస్తరణ

మంత్రి పదవికి సమర్ధుడు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి

పరిగినియోజకవర్గ ఎమ్మెల్యే కు మంత్రి పదవి దక్కాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నా కార్యకర్తలు అభిమానులు

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

అసెంబ్లీ సమావేశాల్లోపు మంత్రి వర్గ కేబినెట్ విస్తరించాలని సీఎం రేవంత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల సమాచారం మేరకు.

బీసీ, ముదిరాజ్, మైనారిటీ వర్గాలతో కలిపి నలుగురికి మంత్రులుగా అవకాశామివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచిస్తున్నట్టు సమాచారం. ఆదిలాబాద్, నిజామాబాద్,రంగారెడ్డి జిల్లాల వారికి ప్రాధాన్యమిచ్చే అవకాశం ఉంది. అయితే పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ప్రజల కోసం అనునిత్యం సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజల మధ్య ఉంటున్నారు. మంత్రి వర్గ విస్తరణలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ రామ్మోహన్ రెడ్డికి మంత్రి మంత్రివర్గంలో చోటు దక్కలని పరిగి నియోజకవర్గానికి చెందిన పార్టీ సీనియర్లు కార్యకర్తలు అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా శ్రీశ్రీశ్రీ తిమ్మమ్మ అవ్వ దశ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు..









వేదాంతంశ్రీకాంతఆచార్యులు, గ్రామ ప్రజలు.

ప్రజా గొంతుక న్యూస్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల్ జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా,అలంపురంనియోజకవర్గం ఇటిక్యాల మండలం ఉదండాపురం గ్రామంలో గత (10) సంవత్సరాల క్రితంనిర్మించినశ్రీశ్రీశ్రీతిమ్మమ్మఅవ్వఆలయమునందు(దశ)వార్షికబ్రహ్మోత్సవాల లో (3) రోజుల కార్యక్రమంలో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామివారియొక్కబ్రహ్మోత్సవాలసందర్భంగా(2)వరోజుఅయిన శుక్రవారంనాడుపూజారులుశ్రీకాంత్, ఆచార్యులు,వెంకటేశ్వర ఆచార్యులు,ఉదయకుమార్,ఆచార్యులఆధ్వర్యంలోప్రాతః కాలంలోసబాప్రార్ధన,సుప్రభాతసేవతోమొదలుకొని,విశ్వక్షేణహోమం,నవగ్రహపె ూమం,మూలమూర్తుల హోమం, పుణ్యాహ వచనం, రిత్విక వరణం, కంకణ ధారణ, గరుడ తాళములు,శ్రీశ్రీశ్రీతిమ్మమ్మ అవ్వప్రధాన కలశ ఆవాహనం, మొదలగు కార్యక్రమాలుగ్రామప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలోగ్రామప్రజలుపెద్దఎత్తునపాల్గొన్నారు. మహామంగళహారతి. అనంతరం(సంతాన కానిజంటలకు)శ్రీశ్రీశ్రీతిమ్మమ్మఅవ్వఆలయమునందుభక్తులు(నిష్టతో)చేసినపెసరబ ్యాళ్లు,అన్నముతోకలిపినముద్దలను పూజారివేదాంతం.శ్రీకాంత్,ఆచార్యులవారిశిష్యబృందంచేతులమీదుగా సంతానంకానిజంటలకు గరుడనివేదన,గావించడం జరిగింది. అట్టిప్రసాదాన్ని ఆలయం చుట్టూ(ఐదు)సార్లుప్రదక్షిణచేసి,తిమ్మమ్మఅవ్వనుమదిలోతలచుకుని తిన్నచోసంతానంకలుగుననిఆగ్రామప్రజలనమ్మకం. చివరగా శ్రీకాంత్ ఆచారి శిష్య బృందం చేతులమీదుగాభక్తులకు తీర్థప్రసాదవితరణచేశారు.



## వీరబ్రహ్మేంద్రస్వామి వారి 12వవార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెల్లం





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం గోల్డ్ స్మిత్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 12వ వార్షికోత్సవ కార్యక్రమానికి కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల%శీ% వెంకట్రావు విచ్చేసి పూజల జరిపించిన అనంతరం కమిటీ వారు శాలువా పూలదండతో సత్కరించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి ఆలయ కమిటీ సభ్యురాలు కేతినేని లలిత.విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి తె%శీ%దోట. సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి. కడియం రామాచారి.విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అనుబోస్ నరసింహచారి.జల్లారపు సునీల్ కుమార్.పండు ఆలయ కమిటీ సభ్యులు స్థానికులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు

## స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట సంచలన లేఖ


పత్రికాప్రకటన

భారత విప్లవోద్యమ నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక దాడిని ఓడిద్దాం

మావోయిస్టు పేరుతో ఆదివాసీలను దొరక బట్టి చంపుతున్నారు. బూటకపు ఎన్కౌంటర్లను, నిజమైన ఎన్కౌంటర్లుగా చిత్రీకరిస్తున్నారు

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆపరేషన్ కగార్ దాడి విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూ... ...గమే

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఆపరేషన్ కగార్ ... దాడిలో
భాగమే. ఆపరేషన్ కగార్ దాడిలో భాగంగానే గ్రామా... ...జలను
దొరక బట్టి చంపడం, బూటకపు ఎన్కౌంటర్లను ని... ...లు (
అధర్మ యుద్ధం) ఈ రాజ్యానికి కొత్తేమీ కాదు.
మూడున్నర నెలల కాలంలో ప్రభుత్వ భద్రత బలగ...
మంది ఆదివాసి మహిళలు, పిల్లలు, వృద్ధులు ఉన్నా...
నాటికల్లా మావోయిస్టు పార్టీని మట్టుబెడతామ...
మావోయిస్టు రహిత భారతదేశాన్ని తయారుచే...
అప్పగించడం కోసం ఈ దాడుల పరంపర కొన సా...
పట్టుకొని నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపి హత్యలు చేశాయి.
బిజెపి ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా దేశాన్ని... ...ారమైన
సంస్థలని, చట్టాలను తీసుకువచ్చి హక్కుల కోసం ఉద్యమిం...
గత ఏడాది కాలంగా చత్తీస్గఢ్ అడవులు, ఆదివాసి ప్రజలపై గ్రా... ...అమాయకులపై
రాజ్యం చేస్తున్న అధర్మయుద్ధం చరిత్రలో నిలిచిపోయేలా అడవుల్ల... ...లక్ష్యంగా చేసుకొని
బాంబుదాడులతో ఆదివాసీప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నారు. పార్టీ నాయకత్వ శ్రేణులను ఎంచుకొని వారిని
నిర్మూలించడం ద్వారానే విప్లవోద్యమాన్ని సమూలంగా తుద ముట్టించవచ్చనే నెపంతో తెరిపి లేకుండా నిత్యం దాడులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

గత కొంతకాలంగా ఛత్తీస్ ఘడ్ లో జరిగిన ఎన్ కౌంటర్ల పై సంచలన లేఖ విడుదల చేశారు. మావోయిస్టులు. ఈ లేఖలో అవన్నీ ఫేక్ ఎన్ కౌంటర్స్ దానికి బాధ్యత వారిదే అంటూ మావోయిస్టుల వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు దండకారణ్యంలో జరుగుతున్న మారణ హోమానికి బీజేపీ నేతలే బాధ్యత వహించాలంటూ హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులు.ఇటీవల కాలంలో మావోయిస్టులకు పెట్టని కోటగా ఉన్న ఛత్తీస్ ఘడ్ లో వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. వరుస ఎన్ కౌంటర్స్ జరుగుతుండడంతో పదుల సంఖ్యలో మావోలు మృతి చెందారు.ఈ ఎన్ కౌంటర్లలో కొందరు కీలక నేతలు మరణించారు.అయితే తాజాగా మావోలు ఘాటైన హెచ్చరికలు చేస్తూ ఒక లెటర్ ను విడుదల చేశారు.దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట సంచలన లేఖ విడుదల చేసారు మావోయిస్టులు.గత ఐదు నెలల్లో 27 ఎన్ కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్లలో 18 ఫేక్ ఎన్ కౌంటర్లేనని ఆరోపించారు.ఈ ఎన్ కౌంటర్స్ లో 107 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందిన వారిలో 45 మంది వరకు సాధారణ పౌరులేనని చెప్పారు. మేము చర్చలకు సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఈ లేఖలో మావోయిస్టులు పేర్కొన్నారు.

## రాఘవపూర్ లో ఘోర రోడ్డు ప్రమాదం

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)**



పరిగి నియోజక వర్గ, పరిగి మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది, పని నుండి లక్ష్మీదేవి పల్లి కి వెళుతున్న లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన మొగులయ్యను గుర్తు తెలియని వాహనదారుడు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి పరారయ్యాడు, రాగాపూర్ గ్రామస్తులు అంబులెన్స్ కి కాల్ చేసి హాస్పిటల్ కి తరలించడం జరిగింది.

## బూర నర్సయ్య గౌడ్ గెలుపు తథ్యం

**-భువనగిరి కోట పై బీజేపీ జెండా ఎగరడం ఖాయం**

**- బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు తథ్యం అని,భువనగిరి కోట పై బీజేపీ జెండా ఎగరడం ఖాయం అని బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ విజయం

ఖాయమని తేలిందన్నారు.పార్టీలకు అతీతంగా కూడా బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేసిన వారు వేలల్లో ఉన్నారని,భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని

గెలవబోతున్నాం,మోదీ మూడవసారి ప్రధానమంత్రిఅవుతారని ధీమా వ్యక్తం చేశారు.మండల కార్యకర్తలను ఉద్దేశిస్తూ బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకుపేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఇదేస్ఫూర్తితో రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న భాజపా అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## అనారోగ్యంతో శతాధిక వృద్ధుడు మృతి



**నివాళులర్పించిన మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్ :**

**శాయంపేట 17/05/24**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన బిల్ల ఎల్లయ్య(98) అనారోగ్యంలో మృతి చెందాడు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎల్లయ్య మృతిపట్ల కుటుంబ సభ్యులను పరామర్శించి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢసానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు గ్రామ పార్టీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భౌతిక కాయాన్ని సందర్శించారు

## తెలంగాణ మాదిగ జేఏసీ మండల ఉపాధ్యక్షునిగా వస్కుల గణేష్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ మాదిగ జేఏసీ సంస్థాన్ నారాయణపురం మండల ఉపాధ్యక్షునిగా మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన వస్కుల గణేష్ ను నియమిస్తూ ఆ సంఘం మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి చంద్రస్వామి శుక్రవారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి సూచనల మేరకు వస్కుల గణేష్ ను నియమించినట్లు మేడి చంద్ర స్వామి తెలిపారు. అనంతరం నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా వసుకుల గణేష్ మాట్లాడుతూ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగ జేఏసీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మాదిగ జేఏసీ మండల ఉపాధ్యక్షునిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీ కళాశాలలో దరఖాస్తుల స్వీకరణ

**- స్పెషల్ అధికారి దేవి కిషన్**

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



**వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 6వ, తరగతి మరియు 10వ, తరగతి పాసైన బాలికలు ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నామని కళాశాల ప్రత్యేక అధికారి దేవి కిషన్ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికలు, అనాధలు, బడి మానేసి ఉన్న బాలికలు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, వలస కార్మికులకు సంబంధించిన పిల్లలు చదువుకోవడానికి అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.ముఖ్యంగా మార్చిలో పదవ తరగతి పాసైన బాలికలు 2024 - 25 అకాడమీకి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.మా కళాశాలలో ప్రవేశాల కొరకు సంప్రదించవలసిన చరవాణి : 9550335857.**

# అక్రమ రిజిస్ట్రేషన్ కేసులో మరో కీలక వ్యక్తి అరెస్ట్ రిమాండ్

**బతికుండగానే మరణించినట్టు ధ్రువపత్రాలు సృష్టించిన ఘనులు**

**జంగయ్యను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపిన పోలీసులు**

**షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి**



రంగారెడ్డి జిల్లా జిల్లేడ్ చౌదరి గూడ మండలంలో ఓ రైతు బ్రతికుండగానే చనిపోయాడని ఫేక్ డెత్ సర్టిఫికెట్ సృష్టించి ఆ రైతు భూమిని మరొకరికి విరాసత్ చేసిన ఘటనలో గడ్డం వెంకటయ్య పిర్యాదు మేరకు రంగారెడ్డి జిల్లా జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో గతంలో తహసశిల్దారుగా పనిచేసిన విజయ్ కుమార్ తో పాటు 8 మంది పై చౌదరిగుడా మండల పోలీసులు కేసులు నమోదు చేశారు వారిపై 420,419,467, 468,471, 34 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఈ కేసులో కేవలం ఇద్దరు మహిళలను మాత్రమే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

నిన్న మరో నిందితుడిగా ఉన్న

జంగయ్యను తిరుపతిలో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం పోలీసులు శుక్రవారం శు క్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.ఇప్పటివరకు ఆ తహశీల్దార్ ను మాత్రం అరెస్టు చేయ్యలేదు. దీనిపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి చౌదరిగుడా మండలం వీరన్నపేట గ్రామానికి చెందిన గడ్డం వెంకటయ్యకు సర్వే నెంబర్ 222/3 లో 20 గుంటల సీలింగ్ పట్టా మరియు 16 /26/2లో 10 గుంటల భూమి ఉంది గత కొన్ని రోజులుగా రైతుబంధు డబ్బులు రాకపోవడంతో అధికారులను కలిశాడు రైతు వెంకటయ్య అసలు భూమే తన పేరు మీద నుండి మరొకరికి విరాసత్ అయినట్టు అధికారులు చెప్పడంతో దానికి తోడు రైతు వెంకటయ్య మరణించినట్లు ధృవీకరణ పత్రాలు జత చేసి 30 గుంటల భూమిని వేరే వ్యక్తుల పేరిట అధికారులు విరాసత్ చేసి పట్టా మార్పిడి చేశారని తేలడంతో రైతు వెంకటయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరు మహిళలైనా గాయత్రి,మమత ను అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు. శుక్రవారం మరో వ్యక్తి జంగయ్య ను అరెస్ట్ చెయ్యగా తహశీల్దార్ ను ఎందుకు అరెస్టు చేసి రిమాండ్ చేయ్యడం లేదనే నియోజకవర్గ స్థాయిలోను విమర్శలు మాత్రం పెద్ద ఎత్తున వ్యక్తం అవుతున్నాయి అయితే ఈ కేసులో తహశీల్దార్ తో పాటు షాద్ నగర్ కు చెందిన ఓ న్యాయవాది కూడా ఉండడం మరిన్ని విమర్శలకు దారి తీస్తుంది.

# సర్పంచ్ పోటీ చేస్తున్నారా... ఈ అర్హత ఉండాల్సిందే.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



ఇప్పటికే తెలంగాణలో అసెంబ్లీ పార్లమెంట్ ఎలక్షన్స్ ముగిసాయి. ఇక సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్నాయి.దీనికి నోటిఫికేషన్ జూన్ చివరి వారంలో వచ్చే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణలో ఉన్నటువంటి దాదాపు 12,700 గ్రామపంచాయతీలకు ఎలక్షన్స్ జరగనున్నాయి. ఇదే తరుణంలో ఏ గ్రామంలో ఎలాంటి రిజర్వేషన్ వస్తుంది అనేది చాలా ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే షెడ్యూల్ ఏరియాలో 1281 గ్రామపంచాయతీలకు, ఎస్టీలకు రిజర్వ్ అయ్యాయి. గ్రామపంచాయతీలో ఏ విధమైన రిజర్వేషన్ వస్తుంది అనేది అందరూ ఎదురు చూస్తున్నటువంటి అంశం. అలాంటి సర్పంచ్ ఎలక్షన్స్ లో పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి అర్హతలు ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.

2018 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలోని 14(1),15(3)గెజిట్ ప్రకారం వీళ్ళ పదవీకాలం ఐదు సంవత్సరాలు. జిల్లా గెజిట్ లో బిసి, ఎస్సీ, ఎస్టీ, మహిళల కోసం రిజర్వేషన్లు ప్రకటిస్తారు. అభ్యర్థి గ్రామపంచాయతీలో ఓటర్ అయి ఉండాలి. 21ఏళ్ల వయసు నిండి ఉండాలి. పోటీ చేసే అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉండరాదు. జైలు శిక్ష అనుభవించిన వారు అనర్హులు. మతిస్థిమితం లేని వారు పోటీకి అనర్హులు. ఐపీ కోసం కోర్టుకు దరఖాస్తు చేస్తున్న వ్యక్తులు కూడా అనర్హులే. ప్రభుత్వానికి చెందిన ఎలాంటి కాంట్రాక్టు పని పొంది ఉండరాదు. గ్రామపంచాయతీ తరఫున పారితోషకం పొందే ప్రాక్టీషనర్ గా ఉండరాదు.

సహకార సొసైటీలో మేనేజర్ లేదా కార్యదర్శిలు పోటీకి అనర్హులు. గ్రామపంచాయతీకి బకాయి ఉన్నా కానీ పోటీకి అనర్హులు. ప్రభుత్వ ఉద్యోగి పోటీలో ఉండరాదు. ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నా వ్యక్తులు పోటీ చేయడానికి వీలు లేదు. పోటీ చేసే అభ్యర్థికి తప్పక బ్యాంక్ అకౌంట్ ఉండాలి. ఆ బ్యాంక్ అకౌంట్ నుంచే వ్యయ ఖర్చులను ఈసీకి చూపించాలి. ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదలైన నాలుగవ రోజు నుంచి పదవరోజు మధ్యలో నామినేషన్ వేయాలి. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 మధ్యలో మాత్రమే నామినేషన్ వేయాలి..పోటీ చేసే వ్యక్తి నామినేషన్ పై తప్పక సంతకం చేయాలి. రిజర్వుడు అభ్యర్థులు అందుకు సంబంధించిన పత్రాలు అందజేయాలి. ఈ నియమాలు పాటించకపోతే వారిని అనర్హులుగా ప్రకటిస్తారు.

## మంత్రి పదవికి సమర్థుడు వీర్లపల్లి శంకర్

**బీసీ సామాజిక వర్గానికి చెందిన వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నా కార్యకర్తలు అభిమానులు**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



అసెంబ్లీ సమావేశాల్లోపు మంత్రి వర్గ కేబినెట్ విస్తరించాలని సీఎం రేవంత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల సమాచారం మేరకు.

బీసీ, ముదిరాజ్, మైనారిటీ వర్గాలతో కలిపి నలుగురికి మంత్రులుగా అవకాశామివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచిస్తున్నట్టు సమాచారం. ఆదిలాబాద్, నిజామాబాద్,రంగారెడ్డి జిల్లాల వారికి ప్రాధాన్యమిచ్చే అవకాశం ఉంది. అయితే షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బడుగు బలహీన వర్గాల నుండి తొలి సరిగా అసంబ్లీ లో అడుగు పెట్టి ప్రజల కోసం అనునిత్యం సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజల మధ్య ఉంటున్నారు. మంత్రి వర్గ విస్తరణలో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ కు మంత్రి మంత్రివర్గంలో చోటు దక్కలని షాద్ నగర్ కు చెందిన పార్టీ సీనియర్లు కార్యకర్తలు అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## షాద్ నగర్ కోర్టు కాంప్లెక్ లోక్ అదాలత్ సమావేశం

**పాల్గొన్న జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ పి.శ్రీదేవి**

**లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసులకు సూచనలు**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి






వచ్చే నెల జూన్ 1 వ తారీఖు నుండి లోక్ అదాలత్ ప్రారంభమై జూన్ 8 తారీఖున నిర్వహించనున్న లోక్ అదాలత్ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ నందు రంగా రెడ్డి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రటరీ పి.శ్రీదేవి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పాల్గొనగా, ఆమె పోలీసు వారికి పలు సూచనలను ఇచ్చారు. లోక్ అదాలత్ సందర్భంగా పెండింగ్ లో ఉన్న అన్ని కేసులను సత్వరం పరిష్కరించుకొనేలాగా కక్షిదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని వారికి సహకరించి కేసులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా సహాయపడాలని ఆమె పోలీసులకు సూచించారు. తరువాత న్యాయవాదులను కూడా కేసుల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ధీరజ్ కుమార్, షాద్ నగర్ ప్రాంత అన్ని పోలీస్ స్టేషన్ల పోలీస్ ఆఫీసర్లు, కోర్టు పోలీసులు, మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ గోశాల గోవులకు పచ్చి గడ్డి అందజేత



**పచ్చి గడ్డి దానం చేసిన షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సాయిబాబా కాలానికి చెందినవారు మంగ శంకర్**

**గో సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి**

**6వ వార్డు కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్

మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ గోశాలలో గోవులకు సంరక్షణ కోసం శుక్రవారం రోజున 6వ వార్డు కౌన్సిలర్ లతా శ్రీ శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఒక ట్రాక్టర్ పచ్చి గడ్డి ఒక వారం రోజుల పాటు అందజేయడానికి ముందుకు రావడం జరిగింది. సందర్భంగా కౌన్సిలర్ వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. అదేవిధంగా గో రక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. నా వంతుగా ఎల్లప్పుడూ దేవాలయం కు సహాయ సహకారాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాల్సిందే

మనోహరాబాద్ 17మే(ప్రజా గొంతుక)



సన్న వడ్లతో పాటు దొడ్డు వడ్లకు కూడా రూ.500 బోనస్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి గ్రామ చౌరస్తాలో పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేసారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలతో తడిసిన ప్రతి గింజకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ కొనుగోలు చేయాలని,అదే విధంగా సన్న వడ్లకు,దొడ్డు వడ్లకు ప్రతి క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కాంగ్రెస్ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కరువు ఏర్పడిందని,కరెంటు రాక బోరు మోటర్లు కాలిపోతున్నాయన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని చెరువులు,కుంటలు,చెక్ డ్యాములు,ప్రాజెక్టులు ఎండిపోయాయని,త్రాగునీటి సమస్య ఏర్పడిందన్నారు.రైతులకు 24 గంటలు ఉచిత కరెంటు,పండించిన పంటలకు గిట్టుబాటు ధర,ఎకరానికి రూ.10000 పెట్టుబడి సాయం అందించిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చే రాయితీలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారిని శ్రీమతి నీరజ గాంధీ**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

ఫరూఖ్ నగర్ మండలంలోని వెలిజర్ల రైతు వేదికలలో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారిని శ్రీమతి నీరజ గాంధీ హాజరై మాట్లాడుతూ...వ్యవసాయంలో రైతులు నూతన పద్ధతులు పాటించాలని ప్రధానంగా రంగారెడ్డి జిల్లాలో రైతులు పామాయిల్ వైపు మొగ్గు చూపాలని సూచించడం జరిగింది. పామ్ ఆయిల్ పంటకు మొక్కల పైన మరియు డ్రిప్ ఇరిగేషన్ కు మరియు పంట నిర్వహణ కొరకు గవర్నమెంట్ రాయితీలు ఇవ్వడం జరుగుతుంది. గవర్నమెంట్ ఇచ్చేటువంటి రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగింది.

రాష్ట్ర ఫామ్ ఆయిల్ సలహాదారులు డాక్టర్ బి.ఎన్ రావు గారు మాట్లాడుతూ పామాయిల్ ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటుంది అదేవిధంగా చీడపీడల బెడద అనేది కూడా తక్కువగా ఉంటుంది ఒక ఎకరానికి 8 నుంచి 12 టన్నుల దిగుబడి అనేది రావడం జరుగుతుంది. దీని ద్వారా రైతుకు ఒక ఎకరానికి నికరంగా లక్ష రూపాయల వరకు మిగులుతుంది అని వివరించారు, అదేవిధంగా పామాయిల్లో మూడు సంవత్సరాల పాటు అంతర పంటలు అన్ని రకాలైనటువంటి కూరగాయలు మొక్కజొన్న పత్తి కంది. అరటి మరియు బొప్పాయి పంటలు సాగు చేసుకోవచ్చని వివరించడం జరిగింది, పామాయిల్ ప్రధానంగా మూడున్నర ఏళ్లకు పంట స్టార్ట్ అయి 30 ఏళ్ల పాటు నిరవధికంగా దిగుబడి అనేది రావడం జరుగుతుంది. నీటి వసతి ఉన్న రైతులు ఈ పంటను వేసుకోవాలని సూచించడం జరిగింది.

వాల్యూ ఆయిల్ గ్యాస్ సర్వీసెస్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహనరావు మాట్లాడుతూ



కంపెనీ రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటుంది, మండలానికి ఒక ఫీల్డ్ ఆఫీసర్ నియమించడం జరిగింది వారి ద్వారా నిరంతరం పంట పర్యవేక్షణ చేయడం జరుగుతుంది, రైతులకు క్షేత్ర సందర్శన లా ద్వారా అవగాహన కల్పిస్తామని వివరించారు.

షాద్నగర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ రాజరత్నం మాట్లాడుతూ... వ్యవసాయంలో రైతులు పామాయిల్ సాగు చేస్తూ అందులో అంతర పంటలుగా పత్తి మొక్కజొన్న కూరగాయలు చిరుధాన్యాలు పండించి అధిక లాభాలు పొందాలని వివరించడం జరిగింది.

ఈ సమావేశనికి హాజరైన అధికారులు షాద్ నగర్ డివిజన్ ఉద్యానవన అధికారిని ఉషారాణి, వెల్జీర్ల క్లస్టర్ ఏఈఓ రమణ రావు,ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ మల్లారెడ్డి రైతులు పాల్గొన్నారు.

# దేవా ను అభినందించిన సీఎం రేవంత్



**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం ద్వారా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ధి దేవాను, హైదరాబాదులో నిర్వహించిన సోషల్ మీడియా రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పెట్టెం, రాష్ట్ర మీడియా అండ్ కమ్యూనికేషన్స్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి లు కూడా కనుబుద్ధి దేవాను అభినందించారు. దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన దేవా కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# నిల్వ ఉంచిన ఆయిల్ నుంచి దుర్వాసన

## వెంటనే అక్కడ నుంచి తొలగించాలి

**-మున్సిపల్ కమిషనర్ కు కొత్తూరు తండా రైతుల విజ్ఞప్తి**

**-ఆయిల్ వాసనతో పాడి ఆవులు చనిపోతున్నాయని ఆవేదన**

**కొత్తూరు మే 17 (ప్రజా గొంతుక )**

అనుమతులు లేకుండా నిల్వ చేస్తున్న ఆయిల్ పరిశ్రమను అక్కడి నుంచి తొలగించాలని రైతులు మున్సిపల్ కమిషనర్ బాలాజీకి శుక్రవారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే కొత్తూరు తండాలోని సర్వే నంబర్ 52, 72 గల భూమి లో షెడ్డు వేసి ట్యాంకర్లలో ఆయిల్ తెచ్చి నిల్వ ఉంచుతున్నారు. ఆ తర్వాత వేరే ట్యాంకర్లలో అక్కడి నుండి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. నిల్వ ఉంచిన ఆయిల్ నుంచి దుర్వాసన వెలువడుతోంది. దీనివల్ల చుట్టుపక్కల పొలాల్లో ఉండే పాడి ఆవులు చనిపోతున్నాయని కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు. వెంటనే అక్కడి నుంచి ఆయిల్ పరిశ్రమను తొలగించాలని వారు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.కమిషనర్ కు ఫిర్యాదు చేసిన వారు గోవింద్ నాయక్, అంజి నాయక్,బాలు నాయక్, రంజానాయక్,రమేష్ నాయక్, సోమ్లా నాయక్,సక్రు, తదితరులు ఉన్నారు.



## కొండంత అండగా నేనున్న...



**నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కోదూరు శివకుమార్ గౌడ్**

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**

మరో మూడు నిరుపేద

కుటుంబాలకు కోదూరు శివకుమార్ గౌడ ఆర్థిక సాయం అందించారు. జనగామ జిల్లా,బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతు మందులు కూడా కొనలేని స్థితిలో ఉన్న మూడు కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి మీకు కొండంత అండగా నేనున్నానని చెప్పి వారికి ఆర్థిక సాయం అందించిన కోదూరు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం పొందిన ఏనుగుల శ్రీలత. కుందాపూ ధనుంజయ. చీర మాధవి. గార్ల కుటుంబాలు శివకుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీటీసీని పరామర్శించిన ఎమ్మెల్యే





**ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం**

కారు ప్రమాదానికి గురై ఆర్విఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బచ్చన్నపేటమండల ఎంపిటిసిల ఫోరం మండలాధ్యక్షుడు దూడల కనకయ్య ను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించి హాస్పిటల్ సూపరండెంట్ మరియు డాక్టర్ తోటి మాట్లాడడం జరిగింది. మెరుగైన వైద్య చికిత్స అందించమని కోరడం జరిగింది సోమవారం వరకు డిశ్చార్జ్ చేస్తామని డాక్టర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యం కాపాడుకోవాలని వారికి తెలిపారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ నెంబర్ షబ్బీర్, ఎంపిటిసి కర్నాల వేణు, యూత్ నాయకుడు అనిల్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుభీమా డెత్ రికార్డు చనిపోయిన రోజే వెంటనే నమోదు చేయించుకోవాలి



**-మండల వ్యవసాయ అధికారి ఏ కరుణామయి**

**ప్రజా గొంతుక మే 17 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**

ములకలపల్లి మండలంలో రైతూ ఎవరైనా చనిపోయిన వారి వివరాలు వెంటనే వారి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి 24 గంటలో తెలిపి వారి మరణ రికార్డు చేయించుకోవాలి అని ప్రతి గ్రామ పంచాయతీ దగ్గర పోస్టర్ అతికించి తెలియపరుస్తున్న ములకలపల్లి మండల వ్యవసాయ విస్తరణ అధికారి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మరియు విస్తరధికారులు రజినీకాంత్,రాహుల్,రమేష్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం

## అన్నదాన ప్రభు గన్నోజి నవీన్ చారి

**కొత్తూరు మే 17 (ప్రజా గొంతుక )**

కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 331వ ఆరాధన మహోత్సవం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జరిపారు. స్వామివారి పల్లకి సేవ మరియు స్వామివారి ఆరాధన పూజా కార్యక్రమాలు మేళ తాళాల మధ్య శాస్త్ర యుక్తంగా స్వామివారికి ధూపదీప నైవేద్యాలు అర్పించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.అనంతరం అన్నదాన ప్రభు,సంఘ ఉపాధ్యక్షులు గన్నోజి నవీన్ చారి అందరినీ మెప్పించి అందరికీ ఆదర్శమయ్యారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం,గ్రామ పెద్దలు,ప్రజలు, యువకులు,అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ లేక ప్రజల ఇబ్బందులు




ప్రజా గొంతుక న్యూస్: శాయంపేట 17/05/24

హన్మకొండ జిల్లా శాయంపేట మండల కూడలి నుండి ఆత్మకూరు కు వెళ్లే దారిలో డ్రైనేజ్ కాలువ లేకుండానే రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేసిన అధికారులు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీనికితోడు వర్షాలు కురుస్తుండడంతో రహదారుల పైకి మురుగునీరు వచ్చేస్తుంది.అలాగే డ్రైనేజీ లేక వ్యర్థాలు నివాస గృహంలోకి చొచ్చుకవస్తుంది స్థానిక ప్రజలు పడరాన్ని పాట్లు పడుతున్నారు.చిన్నపాటి వర్షంవస్తే చాలు వరద నీరు రోడ్లపైకి ఏరులై పారుతుంది దీనికి తోడు భరించలేని దుర్వాసన వెదజ ల్లడంతో ప్రజలు ప్రత్యక్ష నరకం చూస్తున్నారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుకుంటున్నారు.

## గాలి వాన బీభత్సానికి కూలిపోయిన ఇల్లు



-ప్రభుత్వం సహాయం అందజేయాలని బాధితురాలి ఆవేదన

ప్రజగొంతుక న్యూస్ : ఆత్మకూరు 17/05/24

హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో నిన్న కురిసిన గాలి వానకు ఇల్లు కూలిపోయినది వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మునుకుంట్ల సూరమ్మ యొక్క ఇల్లు నిన్న రాత్రి కురిసిన గాలివాన బీభత్సానికి ఇంటి పైకప్పు గోడలు కూలిపోయాయి మరియు ఇంట్లోఉన్న నిత్యవసర సరుకులు తడిసి ముద్దగా మారాయి దీంతో రోజు కూలి పని చేస్తూ జీవిస్తుండే తను ఏం చేయాలో తోచక ప్రభుత్వం తరుపున సహాయం అందజేయాలి అని అధికారులను కోరుకుంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నది

## మెడిసిన్స్ ధరలు తగ్గించిన కేంద్రం



ప్రజా గొంతుతో ప్రతినిధి వినోద్ కుమార్ మే 17

మెడిసిన్స్ ధరలు తగ్గించిన కేంద్రం

మధుమేహం, గుండె, కాలేయ జబ్బులు వంటి వ్యాధుల చికిత్సకు ఉపయోగించే మందులు సహా 42 రకాల ఔషధాల ధరలను కేంద్రం తగ్గించింది. యాంటిసిడ్స్, మల్టీ విటమిన్, యాంటీ బయాటిక్స్ ధరలను తగ్గించింది. తగ్గిన ధరలను డీలర్లు, స్టాకిస్టులకు వెంటనే అందించాలని ఫార్మా కంపెనీలను ఆదేశించింది. ధరల తగ్గింపుతో 10 కోట్లకుపైగా షుగర్ వ్యాధిగ్రస్థులు లబ్ధి పొందనున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మంది షుగర్ వ్యాధిగ్రస్థులు ఉన్న దేశాల్లో భారత్ ఒకటి

## ఐ టి ఐ లో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి




పెద్దపల్లి జిల్లా లోని ప్రభుత్వ , ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణ సంస్థలలో ఆగష్టు 2024-25 వ విద్యా సంవత్సరం ప్రవేశాలకు 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ఎస్ ఎస్ సి మెమో, బోనఫైడ్, కుల, ఆధార్, టి సి ,ఇతర ధ్రువపత్రాలను స్కాన్ చేసి ఆన్ లైన్ నందు దరఖాస్తులు చేసుకొనవలెను. ఈ దరఖాస్తులు ఈ నెల 16-05-2024 నుండి 10-06-2024 వరకు %ట్ఓ.వశ్రీఖఅస్త్రుఖఝ.స్త్రశీజ.ఱఅ షవఎంట్వ% నందు ఆన్ లైన్ లో వెరిఫికేషన్ ఫీజు %=ం%.100 /- చెల్లించి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. 01-08-2024 నాటికి 14 సం.ల వయసు పూర్తి అయినవారు అర్హులు. అభ్యర్థులు తమ సొంత సెల్ ఫోన్ నెంబర్ , ఈ-మెయిల్ ఐడి ఉపయోగించగలరు. అప్లై చేసినపుడు ఉపయోగించినటువంటి ఫోన్ నెంబర్ , ఈ-మెయిల్ ఐడిలను ఐ.టి.ఐ పూర్తయ్యేవరకు మార్చకూడదు. మార్చినచో అడ్మిషన్ కాన్సిల్ అయ్యే అవకాశం ఉంది. రిజిస్ట్రే షన్ చేసిన ప్రతి అభ్యర్థి తమకు నచ్చిన ట్రేడ్లలో ఎక్కువ ఐ.టి.ఐ లలో ఆప్షన్లను ఎంచుకోగలరు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్/కన్వీనర్ ఏ. నర్సింహ్మాచారి తెలియపరిచినారు.

## రేపుగద్వాలజిల్లాకుమిషన్,భగీరథనీరునిలిపివేత

-డిఈఈరవిచంద్రకుమార్ రెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా ధరూర్,మండలంరేవులపల్లిలోనినీటిశుద్ధికర్మాగారాన్నిమే182024శనివారం శుభ్రపరుస్తున్నందున గద్వాల జిల్లా మొత్తం మిషన్ భగీరథ నీటి సరఫరానిలిపివేస్తున్నట్టు, జిల్లాప్రజలుఅందుకుసహకరించాలని మిషన్ భగీరథ,గ్రిడ్,డీఈఈరవిచంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న..




## -తీన్మార్ మల్లన్న గెలిపిద్దాం

బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశం జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండలం శ్రీనివాస గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపును ఉద్దేశించి ఎన్నికలలో భాగంగా జనగామ నియోజకవర్గానికి కరీంనగర్ తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు ఇంచార్జ్ గా మహ్మద్ అఖిల్ పాష మరియు మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న గెలుపుకు అందరం సమీష్టిగా పనిచేయాలి అని ఓటర్లను రెండవ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండలానికి చెందినటువంటి నాయకులు , స్టేట్ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్, జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, మాసాపేట రవీందర్ రెడ్డి, జంగిటి నరేష్, చెరుకురి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, ఎద్దు హరీష్, చింతల కర్ణాకర్, పలు గ్రామ శాఖ అధ్యక్షులు ,మాజీ సర్పంచులు,



మండలఉపాధ్యక్షులు, మండల జనరల్ సెక్రెటరీ, మండల బీసీ ,ఎస్సీ ,ఎస్టీ సెల్ అధ్యక్షులు, మైనార్టీ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,అన్ని గ్రామాల అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు ,కార్యదర్శిలు ,ప్రధాన కార్యదర్శులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# బడులు బాగు పడాలి అందరికీ విద్య అందాలి

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 17

సంగారెడ్డి జిల్లావైస్ ప్రెసిడెంట్ అనుముల రామచందర్

అందరికీ విద్య అనేది స్వాతంత్ర్యం నాటి నినాదం, కానీ నేటికీ కూడా అందరికి విద్య అనేది అందని ద్రాక్షగా మిగిలిపోతోంది. ప్రతి ఆవాస ప్రాంతంలో బడులు నెలకొల్పి నప్పటికీ ఉపాధ్యాయుల కొరత, చాలి చాలని తరగతి గదులు, కనీస సౌకర్యాల కరువు బడులను వెక్కిరిస్తూనే ఉన్నాయి. ఏకోపాధ్యాయ పాఠశాలలు, ఇద్దరు, ముగ్గురితో నడిచే బడులెన్నో దర్శనమిస్తున్నాయి. తరగతికి ఒక ఉపాధ్యాయుడు చేదిరిపోయిన కలగ మారిపోయింది. సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు సాకారం కాలేదు. వెరసి ఉపాధ్యాయుల కొరత ఒక వైపు, తరగతి గదుల కొరత మరో వైపు, కనీస సౌకర్యాలు లేక ప్రభుత్వ విద్యకు విఘాతం కలుగుతుంది. ప్రభుత్వ బడులంటే బడుగు, బలహీన నిరుపేద పిల్లల నిలయాలు. కనీస సౌకర్యాలు లేకున్నా, కనీస విద్య అందుతుందని ఆశించే ఆశా జీవులకు నిలయాలు. అంది అందని ప్రాథమిక విద్య ప్రాథమిక హక్కును కాపాడలేకపోతోంది. ప్రభుత్వ బడులల్లో విద్యార్థుల నమోదు పెరగాలంటే, విద్యార్థికి కావలసినవన్ని కూడా ప్రభుత్వమే కల్పించాలి, అందరికి విద్య అనేది సాకారం అవుతుంది.

**ఉచిత పాఠ్య పుస్తకాలు:**

ప్రభుత్వ బడులల్లో చదివే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే ఉచిత పాఠ్య పుస్తకాలను అందిస్తుంది. ఇది హర్షించదగ్గ విషయం. బడి బాట ప్రారంభం నాటికి పాఠ్య పుస్తకాలు పాఠశాలలకు చేరితే ఇంకా బాగుంటుంది. బడులు తెరిచే నాటికి ప్రతి విద్యార్థి చేతిలో పాఠ్య పుస్తకం చేరాలి. కానీ జూన్ 12 నాటికి మొదటి దశలో కొన్ని పుస్తకాలు, ఆ తర్వాత కొన్ని, ఇలా మూడు దశలుగా ఆగస్టు దాకా కూడా ఉచిత పాఠ్య పుస్తకాలు అందరికి చేరని వైనం కనపడుతుంటది. కావునా బడులు తెరిచే నాటికి ప్రతి విద్యార్థికి అన్ని పుస్తకాలు అందేలా పరిస్థితులు మారాలి.

**వర్క్ బుక్కులు సరఫరా చేయాలి:**

గత విద్యా సంవత్సరం ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం అమలులో భాగంగా తెలుగు, ఆంగ్లం మరియు గణితం విషయాలకు వర్క్ బుక్కులను ప్రతి విద్యార్థికి ఇవ్వడం మూలంగా, విద్యార్థులు ప్రతి రోజు ఎప్పటికప్పుడు పాఠ్యఅంశానికి సంబంధించి కృత్యాలు పూర్తి చేయడం, విద్యార్థుల అభ్యసనంలో ఆశాజనక ఫలితాలు వచ్చాయి. నేర్చుకోవడంలో ఒక టార్గెట్ గా వర్క్ బుక్కులలోని కృత్యాలు ఉపయోగపడ్డాయి. కాబట్టి ఈ విద్యా సంవత్సరం కూడా వర్క్ బుక్కులు బడులు తెరిచే నాటికి అందిస్తే బాగుంటుంది.

**ఉచిత ఏకరూప దుస్తులు:**

ప్రతి ఏటా, ప్రతి విద్యార్థికి రెండు జతల ఉచిత ఏకరూప దుస్తులను అందించడం విద్యార్థులకు ఒక వరం లాంటిది. గతమంతా కూడా ఉచిత దుస్తులు నాసిరకం బట్ట, సరిపోని కొలతలు, ఊడిపోయే గుండీలు, ఖాజాలతో ప్రయివేట్ ఏజెన్సీ ద్వారా కొట్టించి సరఫరా చేశారు. ఈసారి గ్రామాలలోని మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రతి పాఠశాలకు వచ్చి, ప్రతి విద్యార్థి కొలతలు తీసుకొని కుట్టడం జరుగుతుంది. బడులు పునప్రారంభం నాటికి ప్రతి విద్యార్థికి నాణ్యతతో కూడిన ఉచిత ఏకరూప దుస్తులు అందేలా విద్యా శాఖ చొరవ చూపాలి. ఒక జత దుస్తులుకుట్టడానికి ప్రస్తుతం 50 రూపాయలు చెల్లిస్తున్నారు, ఇవి ఏమాత్రం సరిపోవు. కుట్టు చార్జీలు కూడా పెంచాల్సిన అవసరం ఉంది.

**స్కావెంజర్లను నియమించాలి:**

పాఠశాల నిర్వహణలో భాగంగా నీటి సౌకర్యం ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజనం, పాఠశాల ఆవరణ, తరగతి గదులు శుభ్రం లాంటి పనుల కోసం ప్రతి పాఠశాలకు 2500 రూపాయల వేతనంతో ఒక స్కావెంజరును నియమకం చేశారు.

గత ప్రభుత్వం స్కావెంజర్లను తొలగించింది. ఫలితంగా ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణ ఇబ్బందిగా మారిపోయింది. పాఠశాలలోని పనుల బాధ్యత గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్మికులకు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కార్మికులకు అప్పగించిన కూడా పాఠశాల నిర్వహణ కష్టముగా మారిపోయింది.

ఉపాధ్యాయులే కార్మికులుగా మారిపోయి పాఠశాల పనులు చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. కావునా ప్రతి పాఠశాల నిర్వహణ కోసం స్కావెంజర్లను తిరిగి నియామకం చేస్తే బడులల్లో పచ్చదనం, పరిశుభ్రత వెల్లివిరుస్తుంది.

**మధ్యాహ్న భోజనం:**

విద్యార్థుల హాజరు నిలకడ కోసం ప్రోత్సాహపూరితంగా ఉండాలని ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం అమలు చేయడం ద్వారా సత్ఫాలితాలు వస్తున్నాయి. ఉదయం వచ్చిన విద్యార్థి, తిరిగి సాయంత్రమే ఇంటికి వెళ్తున్నాడు, మధ్యాహ్నం ఇంటికి వెళ్లాల్సిన పనిలేదు. బడి సమయాన్ని పూర్తిగా బడిలోనే గడిపే అవకాశతో బడిపట్ల ఇష్టం పెరుగుతుంది, దానితో బడి మానివేయడం తగ్గిపోయి హాజరు శాతం పెరుగుతుంది. ఇప్పుడు మెనూను మార్చాల్సిన అవసరం ఉంది. భోజనంలో పోషకాల శాతం పెంచాలి. ఒక విద్యార్థికి ప్రాథమిక స్థాయిలో 5.45 పైసలు మాత్రమే చెల్లిస్తున్నారు. ప్రస్తుత ధరల సూచికకు ఏమాత్రం సరిపోవు. వంటచేసే వారిమీద ఆర్థిక భారం పడుతుంది. పెరిగిన ధరలకనుగుణంగా ఈ ధరలను పెంచాలి. నెల నెలా బిల్లులను చెల్లిస్తూ ఉండాలి.

**గుడ్ల ధరలను పెంచాలి:**

విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు మధ్యాహ్న భోజనంలో వారానికి 3 రోజులు గుడ్లు అందించడం జరుగుతుంది. ఒక గుడ్డుకు కేవలం 5 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. మార్కెట్లో గుడ్ల ధరలు ఎక్కువగా ఉన్నందున వంట కార్మికులకు, ప్రధానోపాధ్యాయులకు భారంగా మారింది. కావునా మార్కెట్ ధరాలకనుగుణంగా



గుడ్ల ధరలను పెంచాలి. గుడ్ల బిల్లులను వెంటవెంటనే చెల్లించాలి.

**ఆల్పాహారం:**

ఆల్పాహారం పథకం ఆరంభ శురత్వంగా ప్రారంభించి, అమలులో చిత్తశుద్ధి లేకుండా పోయింది. విద్యార్థులకు బడిపట్ల మక్కువ చూపేందుకు, హాజరు శాతం పెంచేందుకు అల్పాహారం పథకం ఉపయోగపడింది. ఈ పథకం అమలుకు విద్యాశాఖ చోరవ చూపి అమలు చేయాలి.

**గ్రాంట్ ను పెంచాలి:**

ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు వేర్వేరుగా పాఠశాల గ్రాంటును విద్యా శాఖ విడుదల చేస్తుంది. పాఠశాల గ్రాంట్ తోనే పాఠశాలలను నిర్వహించాలి. ప్రస్తుతం ఇచ్చే గ్రాంటు ఏమాత్రం సరిపోవడం లేదు. స్టేషనరీ, జాతీయ పండుగల నిర్వహణ, నీటి సౌకర్యం, విద్యుత్తు బిల్లులు, ఆన్ లైన్ పనులు, పరీక్షల నిర్వహణ, పచ్చదనం, పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, తోట పనుల కోసం పాఠశాల గ్రాంటును పెంచాలి, పాఠశాల ప్రారంభంలోనే గ్రాంటును విడుదల చేయాలి.

**సరిపోని టీచర్లు:**

ప్రాథమికలో 5 తరగతులు, ప్రాథమికొన్నతలో 7 లేదా 8 తరగతులు, ఉన్నత పాఠశాలలో 5 తరగతుల నిర్వహణ కోసం సరిపోని ఉపాధ్యాయులు లేక విద్య కుంటుబడుతోంది. ఎఫ్ ఎల్ ఎన్, ఉన్నతి లాంటి కార్యక్రమాలు అమలు చేయాలంటే ప్రతి తరగతికి, ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. చాలా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. 2019 లో టిఆర్టీ ద్వారా ఉపాధ్యాయ నియామకం చేశారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 11062 పోస్టులతో నోటిఫికేషన్ జారీ చేశారు. చాలా బడులలో సరిపోను టీచర్లు లేక విద్య కొనసాగడం లేదు. ఐదేండ్లుగా నియమకాలు లేవు. టీచర్లు పదవి విరమణ పొందుతున్నారు తప్ప, ఉపాధ్యాయ నియామకాలు లేకుండా పోతున్నాయి. ఈ పరిస్థితులు అభ్యసనం మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఉపాధ్యాయ ఖాళీలు వెంట వెంట భర్తీ చేస్తేనే విద్యాభివృద్ధి జరుగుతుంది కావునా ప్రస్తుత ప్రభుత్వం విద్యా శాఖ మీద ప్రత్యేక దృష్టి పెట్టి అందరికి విద్యను అందించేందుకు నూతన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాం.

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఇటుక బట్టీలు

**అనుమతులు లేకుండా నిర్వహణ**
**బాల కార్మికుల నిర్మూలనపై కన్నేయండి సర్**
**కార్మిక చట్టాలకు తూట్లు.. కూలీలతో వెట్టి చాకిరి**

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా వెలిస్తున్నాయి. అయితే బతుకుదెరువు కోసం ఎక్కడికెక్కడి నుంచో వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న వలస కూలీలు అష్ట కష్టాలు పడుతున్నారు. వెట్టి చాకిరి చేయించుకునే ఇటుక బట్టి నిర్వాహకులు నియోజకవర్గంలో అడ్డు అదుపు లేకుండా పోతుంది. కనీస వేతనం లేకుండానే కూలీల జీవితాలు అత్యంత దుర్భర పరిస్థితుల్లో గడిచిపోతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారు కావడంతో ఎవ్వరికీ చెప్పుకోలేని దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఫరూఖ్ నగర్ మండలం వెంకన్న గూడెం సమీపంలో ఇటుక బట్టి లో ఏళ్ళ తరబడి చైల్డ్ లేబర్ విధులు నిర్వహిస్తున్నారు.పంట పొలాలలో ఏర్పాటు చేయడమే కాకుండా స్థానికంగా ఉండే వనరులన్ని కొల్లగొడుతున్నారు. అక్రమ వ్యాపారాలు స్థానికంగా బహిరంగంగా కొనసాగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంటే ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహించే వారు మాత్రం ఉచిత విద్యుత్‌ను తమ వ్యాపారాలకు వాడుకుంటున్నారు. పట్టా భూములల్లో ఉన్న బోరులను సైతం వ్యాపారానికి అనుగుణంగా వాడుకుంటున్నారు. పరిసర ప్రాంతాలలోని కుంటల్లో, చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలించి ఇటుకల తయారీకి ఉపయోగిస్తున్నారు.

**చదువుకోవాల్సిన బాల్యంలో వెట్టిచాకిరి చేయిస్తున్న ఇటుక బట్టి నిర్వాహకులు**

కార్మిక చట్టాలు కూడా వర్తింపచేయకుండా వారితో పని చేయించుకుంటున్నారు. బాల కార్మికులతో పనులు చేయించడం చట్టరీత్య నేరం అయినా అవి పట్టింపు లేకుండా యదేచ్ఛగా మూడు పువ్వులు ఆరు కాయలుగా కోట్లు కొల్లగొడుతూ ఇటుక బట్టి వ్యాపారాలు కోట్లు గడిస్తున్నారు.కేవలం తిండి పెడితే చాలు ఇక్కడే పడి ఉంటారన్న రీతిలో వారి చేత ఇటుక బట్టి యజమానులు వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు.దానికి తోడు ఇతర రాష్ట్రాలు వలస రావడంతో ఎవరికి చెప్పు లేక గత్యంతరం లేక వారి వేదనలు భరిస్తున్నారు. మరోవైపు ఇటుక బట్టికి మట్టి కావాలంటే రెవెన్యూ అధికారుల నుండి అనుమతులు తీసుకోవాల్సి వుంటుంది. కానీ ఎటువంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ చెరువుల్లో ఉన్న మెత్తటి మట్టిని దర్జాగా సేకరించి



పెద్ద పెద్ద గుట్టలుగా మట్టిని నిలువ చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అక్రమ ఇటుక బట్టీలను నివారించే నాథుడే కరువయ్యాడని స్థానికులు వాపోతున్నారు.

సంబంధిత రెవెన్యూ అధికారులు,చైల్డ్ లేబర్ అధికారులు స్పందించి బాల కార్మికుల చేర నుంచి విముక్తి కల్పించాలని, ఇలాంటివి పునర్వృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు కోరారు.

# బీపి తో గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరిజిల్లా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై పాపారావు గారు ప్రపంచ రక్తపోటు దినోత్సవ సందర్భంగా %జఎజ% చౌటుప్పల్ లో నిర్వహించిన కార్యక్రమంలో. బీపీతో గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయని భారత్ లో ఏటా అధిక రక్త ప్రసరణ వల్ల వచ్చే గుండెపోటు పక్షవాతంతో 16 లక్షల మంది చనిపోతున్నారని . ప్రపంచంలో సంభవించే మరణాలకు మొదటి ప్రధాన కారణము బీపీ ఎక్కువగా ఉండటమే అన్నారు

ఈ సంవత్సరం %ఔనూ% పిలుపు

"రక్త పోటును ఖచ్చితంగా కొలవండి,నియంత్రించండి,

ఎక్కువ కాలం జీవించండి" సాధారణ

బీ పి 120/80 ఉండాలని, ఇప్పుడున్న ఆహారపు అలవాట్లు వల్ల బి పి రోగు ల సంఖ్య రోజురోజు కు పెరుగుతుందని.2025 నాటికి దేశంలో బీపీ రోగుల సంఖ్యను 25% తగ్గించాలని %ఔనూ% నిర్ణయించిందిని , మంచి ఆహారపు అలవాట్ల వల్ల,మంచి ఆరోగ్యపు అలవాట్ల వల్ల బిపిని సులభంగా తగ్గించవచ్చని తెలియజేశారు. పొగతాగడం, మద్యం సేవించడం, మానుకోవాలని, మాంసము, ఉప్పును, మసాలాలు,బేకరీ ఫుడ్,తగ్గించుకోవాలని పండ్లు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని. ప్రతిరోజు యోగా, వ్యాయమము, వాకింగ్, సైక్లింగ్,లాఫింగ్ తెరపి,పిల్లలతో గడపడము ఆటలాడడము మనసుకు ఆహ్లాదకరంగా ఉండే ప్రదేశాలను సందర్శించడము, రోజుకు 8 గంటలు నిద్రపోవడము,టీవీ, సెల్ ఫోన్లు వాడకం తగ్గించడం ఏదైనా విషయాలను పదేపదే గుర్తుచేసుకోకపోవడం, పోట్లాడకపోవడము ఎవరితోనైనా నవ్వుతూ మాట్లాడడం. ఏదైనా పనిని నిర్ణయించుకున్న పుడు సమయాన్ని సరిగా పాటించడం అనుకున్న సమయంలో ఆ పనిని పూర్తి చేయడానికి ప్రణాళికను ఏర్పాటు చేసుకోవడం. అనుకున్న సమయం కన్నా ముందే ఆ స్థలానికి చేరుకోవడం. ఇంటి



వాతావరణం ఆహ్లాదకరంగా మార్చుకోవడం చేయాలన్నారు, బీపీ రోగుల సంఖ్యను తగ్గించడానికి ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటింటికి వచ్చి బీపీని చెక్ చేస్తున్నారని 18 సంవత్సరాలు నిండిన పై వారందరూ తప్పకుండా బీపీని చెక్ చేసుకుని డాక్టర్ సలహాలు పాటించి మందులు వాడినట్లయితే గుండెపోటుతో వచ్చే మరణాలను ఎంతవరకైనా తగ్గించవచ్చు అని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ గారు, %ఎఎణవీడనూ

%డాక్టర్ యశోద గారు, %ఎఎణవీడనూ% డాక్టర్ శిల్పిని గారు,మరియు పోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ %వీ% సుమన్ కళ్యాణ్ గారు, డాక్టర్ కాటంరాజు గారు

%ణతీ% లు,%మీనూ% లు,%ణజుమీ% మధుసూదన్ గారు %జనూ% చంద్రశేఖర్ గారు, సిహెచ్ఓ నాగేష్ గారు %ఎజు% శ్రీనివాస్ రెడ్డి గారు మరియు %వీఎజూ% జి ఇస్తారి గారు సత్యనారాయణ గారు %ంబశీ% అశోక్ గారు,%ూఎచీ%శశికళ గారు మరియు%వీనూ (ఖీడవీ%)ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ హైపర్ టెన్షన్ దినోత్సవం రాబోతున్న సందర్బంగా...

**-ఆర్ ఎన్ సీ హాస్పిటల్ డాక్టర్ సుధీర్ దావాలా సూచనలు**

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

2024-ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సమీపిస్తున్న తరుణంలో హైదరాబాదులోని ఆర్ ఎన్ సీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రముఖ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సుధీర్ దావాలా, అధిక స్థాయిని సమర్థవంతంగా నిర్వహించడం కోసం 3ఎమ్ విధానాన్ని అవలంబించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

హైపర్‌టెన్షన్, తరచుగా "నిశ్శబ్ద కిల్లర్" గా సూచించబడుతుందని ఇది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందికి గణనీయమైన ముప్పును కలిగిస్తుందని దాని భయంకరమైన పరిణామాలను నివారించడానికి చురుకైన చర్యల అవసరమని చెప్పారు.

వ్యక్తులు తీసుకోగల కింది ముఖ్యమైన దశలను డాక్టర్ దావాలా హైలైట్ చేశారు:

రక్తపోటు యొక్క సాధారణ పర్యవేక్షణ రక్తపోటు నిర్వహణ యొక్క పునాదిగా పనిచేస్తుంది. డాక్టర్. దావాలా వ్యక్తులు నమ్మకమైన ఇంటి రక్తపోటు మానిటర్‌లలో పెట్టుబడి పెట్టాలని మరియు కనీసం నెలవారీ రీడింగులను నిర్వహించాలని సలహా ఇస్తున్నారు, సాధారణ మరియు హైపర్‌టెన్సివ్ శ్రేణుల మధ్య తేడాను తెలియజేస్తారు:

సాధారణం: 120/80 ఎమ్ ఎమ్ హెచ్ జీ కంటే తక్కువ

రక్తపోటు: 130/90 ఎమ్ ఎమ్ హెచ్ జీ లేదా అంతకంటే ఎక్కువ

రక్తపోటు రీడింగ్‌ల యొక్క సమగ్ర రికార్డును నిర్వహించడం వలన రెగ్యులర్ చెక్-అప్‌ల సమయంలో ఆరోగ్య సంరక్షణ ప్రదాతలతో సమాచార చర్చలను సులభతరం చేస్తుంది, అవసరమైన సకాలంలో సర్దుబాట్లను అనుమతిస్తుందన్నారు.

జీవనశైలి మార్పులు రక్తపోటును తగ్గించడంలో జీవనశైలి మార్పుల యొక్క తీవ్ర ప్రభావాన్ని డాక్టర్. దావాలా చెప్పారు.

ఆహార సర్దుబాటులు సోడియం తీసుకోవడం తగ్గించడం, ప్రాసెస్ చేసిన ఆహారాలను పరిమితం చేయడం మరియు పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు లీన్ ప్రోటీన్లకు ప్రాధాన్యత ఇవ్వడం,వ్యాయామ నియమావళి వారానికి కనీసం 30 నిమిషాల మితమైన-తీవ్రత ఏరోబిక్ యాక్టివిటీ కోసం ప్రయత్నించడం,

బరువు నిర్వహణ స్పష్టమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందేందుకు ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం,ధూమపాన విరమణ రక్తనాళాల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ధూమపానానికి దూరంగా ఉండటం,

ఆల్కహాల్ తీసుకోవడం నియంత్రించడం, అధిక రక్తపోటు నుండి రక్షించడానికి ఆల్కహాల్ వినియోగాన్ని పరిమితం చేయడం,ఒత్తిడి నిర్వహణ పద్ధతులు ఒత్తిడి స్థాయిలను తగ్గించడానికి ధ్యానం, యోగా లోతైన శ్వాస వంటి విశ్రాంతి పద్ధతులను స్వీకరించడం, మందులు రెగ్యులర్ ఫాలో-అప్ అవడం,

నిరంతర రక్తపోటు ఉన్న వ్యక్తులకు, జీవనశైలి మార్పులకు మందులతో పూరకం అవసరం కావచ్చని డాక్టర్. దావాలా సూచించిన మందుల నియమాలకు కట్టుబడి ఉండటం ఆవర్తన తదుపరి అపాయింట్‌మెంట్‌లను షెడ్యూల్ చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.




ఆరోగ్య రక్షణ అందించువారు ఈ సందర్శనలు పురోగతిని నిరంతరం పర్యవేక్షించడం వలన అవసరమైతే మందుల సర్దుబాటు మరియు హృదయ ఆరోగ్యం యొక్క సమగ్ర మూల్యాంకనాన్ని సులభతరం చేస్తాయన్నారు.

ఆర్ ఎన్ సీ హాస్పిటల్ గూర్చి రమేష్ న్యూరో కేర్ హాస్పిటల్, ప్రాణధార హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ లిమిటెడ్ 2021లో స్థాపించబడింది, పయనీరింగ్ మెథడాలజీల ద్వారా హెల్త్‌కేర్‌ను అభివృద్ధి చేయడంలో తిరుగులేని నిబద్ధతను మరియు క్లినికల్ ఫలితాలను మెరుగుపరచడంపై ఏక దృష్టిని చూపుతుంది. మా ఆసుపత్రి, పడకల సామర్థ్యం 100 కంటే ఎక్కువగా ఉంది, విస్తృతమైన వైద్య సేవలను అందిస్తుందని,న్యూరాలజీ,పల్మోనాలజీ, కార్డియాలజీ, గైనకాలజీ మరియు ప్రసూతి శాస్త్రంతో సహా బహుళ రంగాలు,ఆర్థోపెడిక్స్ మరియు స్పోర్ట్స్ మెడిసిన్, న్యూరోసర్జరీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ,మెడికల్ అండ్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఈ ఎన్ టీ , మెడికల్ అండ్ సర్జికల్ ఆంకాలజీ, డెర్మటాలజీ, పీడియాట్రిక్స్,సైకియాట్రీ విభాగాలు, ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ మెడిసిన్ వంటివి ఉన్నాయన్నారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఎల్లన్న శివకుమార్ యాదవ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 17

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు సమయాన్ని కేటాయించి కలిసి మాట్లాడుతా అని మాట ఇవ్వడం జరిగింది. నేడు ఇచ్చిన మాట ప్రకారం హైదరాబాద్. లో దస్పల హోటల్లో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎల్లన్న గారి శివకుమార్ యాదవ్ ను కలుస్తూ ఫోటో ఇవ్వడం జరిగింది.

ఇచ్చిన మాట నిలబెట్టుకుని మమ్మల్ని కలిసి సమయం కేటాయించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి సీఎం రేవంత్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ మే 17

అధికారులు అప్రమత్తంగా ఉండాలి సీఎం రేవంత్

తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ సూచించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మ్యాన్ హోల్స్ నిర్వహణ, వరద ముంపు నివారణపై దృష్టి సారించాలన్నారు. విద్యుత్ సరఫరా స్తంభించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. ఈ నెల 20 నుంచి రాష్ట్రానికి భారీ వర్ష సూచన ఉండటంతో అధికారులను సీఎం రేవంత్ అప్రమత్తం చేశారు.

## రైతులకు సంబరం అందించే జల్లులు



ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంఛార్జి/మే 17:-

చిన్నంబావి మండలం లో అనుకున్న దాని కంటే ముందే తొలకరి జల్లులు మండలం లో రైతులను పలకరించాయి, ప్రతి సంవత్సరం మండలానికి నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వస్తున్న సందర్భం లో రైతంగం ఖరీఫ్ సీజన్ లో పంటలు వేయడానికి వెనక ముందు ఆలోచించేవారు.కానీ ఈ క్రొద్రి నామ సంవత్సరం లో వర్షాలు అనుకున్న దాని కంటే ముందు గానే మండలం లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి, ఈ ముందస్తు వర్షాలు మరో రెండు మూడు రోజుల పాటు తెలంగాణ లో వివిధ జిల్లాల్లో కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది, ఈ ఖరీఫ్ సీజన్లో తొలకరి జల్లులు రైతులను పులకరించే విధంగా కురవడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, మే 31 నాటికి తెలంగాణ రాష్ట్రం లో ఋతుపవనాలు వస్తాయని జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నైరుతి దిశగా అరేబియా సముద్రం మీదుగా హిమాలయం వైపు తీసుకొస్తున్న ఈ రుతుపవనాలే నైరుతి రుతుపవనాలుగా పిలుస్తారు, తిరిగి అక్టోబర్ మాసం లో వ్యతిరేక దిశ గా పయనిస్తున్న రుతుపవనాలను ఈశాన్య రుతుపవనాలు అంటారు, ఆ సమయం లో నైరుతికి వ్యతిరేకంగా గాలులు వీస్తాయి దీనినే ఈశాన్య రుతుపవనాలుగా అంటారు, తెలంగాణలో అనుకున్న దాని కంటే ముందే ఋతుపవనాల రాక ప్రారంభమవుతుందని ఈ సంవత్సరం సూర్యుడు మండే అగ్ని గోళం అనే విషయాన్ని ప్రపంచానికి తెలియజేశాడు, మునుపెప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలు ఉక్కు పోతా అధిక ఉష్ణోగ్రతల మూలం గా ఆకాశం బద్దలయ్యే భూమి భూకంపం వచ్చే విధంగా ఈ ఎండలు మితి మీరి రావడం వల్ల ఈ సారి వర్షాలు అధికంగా కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ముందు గానే తెలిపారు. ఏది ఏమైనా ఈ ఖరీఫ్ సీజన్ కు వర్షాలు ముందుగా రావడం చేత రాష్ట్ర రైతాంగం తో పాటు మండల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## తునికాకు కట్ట రేటు పెంచాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



తునికాకు కార్మికులతో చర్చలు జరిపి, తునికాకు కట్ట రేటు పెంచాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘం ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న డిమాండ్ చేశారు. శుక్రవారం పైడిగూడెం, చింతకుప్ప తునికాకు కల్లాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుమ్ముగూడెం మండల తాసిల్దార్, ఫారెస్ట్ రేంజర్, తునికాకు కల్లాలను నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి తునికాకు కట్ట రేటు నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ, 2023 లో ఇచ్చిన మూడు రూపాయల ఒక్క పైసా పాత రేటు నిర్ణయించి తునికాకు సేకరించడం వలన తునికాకు కార్మికులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. తునికాకు కల్లాలలోనే కార్మికులకు డబ్బులు ఇవ్వాలని, గతంలో పెండింగ్ లో ఉన్న బోనస్ నిధులను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సకాలంలో పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి:: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఎస్.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు

జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు మే 17 : ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన మౌలిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.

శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలచే అభివృద్ధి పనులు, ధరణి దరఖాస్తులు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.




జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా నిర్వహించ డంలో కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది పోషించిన పాత్రను అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపద్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు మంచి పురోగతి సాధించారని, దాదాపు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ కమిటీని ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయ పనులు గ్రౌండ్ చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు.

అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన కనీస మౌలిక వసతుల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని, పాఠశాల లను పున ప్రారంభించేందుకు మనకు మరో 20 రోజుల గడువు మాత్రమే ఉందని,

ఆ లోగా మంజూరు చేసిన అభివృద్ధి పనులను తప్పని సరిగా పూర్తి చేసి పాఠశాలను ప్రారంభించేందుకు సన్నద్ధం కావాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బాలికల సంఖ్య ప్రకారం తప్పనిసరిగా ప్రత్యేకంగా టాయిలెట్లు ఉండాలని, వీటిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు పెయింటింగ్ వేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన చోట పెయింటింగ్ పనులు సైతం చేపట్టాలని, మంజూరు చేసి ఇప్పటి వరకు గ్రౌండ్ కాని పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలని

సీఎస్ సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూలు యూనిఫామ్ జిల్లాలకు చేరుతున్నా యని, ఇప్పటి వరకు 17 జిల్లాలకు బట్టలు చేరాయని, మరో 3 రోజులలో మిగిలిన జిల్లాలకు యూనిఫామ్ బట్టలు చేరతాయని సిఎస్ తెలిపారు. జిల్లాలో కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన గుర్తించిన స్వశక్తి మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫాంలు కుట్టే ఆర్డర్ అందించాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. పాఠశాలలు పున ప్రారంభానికి ముందే విద్యార్థులందరికీ తప్పనిసరిగా యూనిఫారం లు అందించే విధంగా సన్నద్ధమయ్యేలా రెగ్యులర్ గా మానిట రింగ్ చేయాలని సీఎస్ సూచించారు.

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం లక్ష్యంగా మార్చి 15 నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి లక్షా 15 వేల దరఖాస్తులను పరిష్కరించామని, లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసినందున మరోసారి ధరణి దరఖాస్తుల ప్రత్యేక డ్రైవ్ పునః ప్రారంభించాలని, మే చివరి నాటికి ధరణి పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని, ధరణి దరఖాస్తుల పరిష్కారంపై

జిల్లా కలెక్టర్లు రెగ్యులర్ గా తహసిల్దారులతో సమావేశం నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్ సమస్యలను పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పెండింగ్ దరఖాస్తు లను త్వరితగతిన పరిష్క రించేందుకు అవసరమైన మార్పులు ధరణి మాడ్యుల్స్ లలో చేయడం జరిగిందని సీఎస్ తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులలో అధికంగా రెవెన్యూ, ధరణి సంబంధిత సమస్యలు అధికంగా వస్తున్నాయని, వీటిని ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు.

డిసెంబర్ 8న ప్రజావాణి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించామని, ఎన్నికల నేపథ్యంలో జూన్ 7 వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిలిపివేశామని, ప్రజావాణి కార్యక్రమం పునః ప్రారంభానికి ముందే పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిష్కరించాలని సీఎస్ అన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరపై కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని, అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో పెట్టాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా సత్వరమే కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.

ఈ సమవేశం లో ఆర్ డి ఓ సాత్యపాల్ రెడ్డి, డి ఆర్ డి ఎ.శ్రీనివాస్ కుమార్, సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, విద్య శాఖ అధికారి పాణిని, వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్ర, ఎస్ సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేకల ఆనంద్ జన్మదిన వేడుకలు









## భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలి

ప్రజా గొంతుక/ శంషాబాద్

శంషాబాద్ రాజకీయంలో అంచలంచలుగా ఎదుగుతున్న బీజేవైఎం యువ నాయకులు మేకల ఆనంద ముదిరాజ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, ప్రజలకు సేవ చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ ఆకాంక్షించారు. శుక్రవారం ఈ మేరకు ఆనంద్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని బీజేవైఎం నాయకుల ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్, హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాలలో మాత్రమే ప్రజలకు సంపూర్ణమైన సేవా కార్యక్రమాలు చేపట్టడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోబీజేపీ రంగా రెడ్డి జిల్లా కార్య ధర్మ నానవాలా కుమార్ యాదవ్ .,వెంకటేష్ సతీష్ రెడ్డి,కొనమల శ్రీనివాస్,మురళి,మేకల పవన్ సిద్ధాంతి భాస్తి నాయకులు,బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ మీడియా కోఆర్డినేటర్ రవి నాయక్



ప్రజాగొంతుక,చౌడాపూర్: శుక్రవారం రోజున చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవి నాయక్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రవి నాయక్ మాట్లాడుతూ ఏప్రిల్ 26 తేదీ న సోషల్ మీడియా మీటింగ్ లో సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా సోషల్ కోఆర్డినేటర్లతో మే 16వ తేదీన ప్రత్యేకంగా కలుస్తానని మాట ఇచ్చి, మాటను నిలబెట్టుకున్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వాక్యానించారు.

## థర్మో కేబుల్ కార్మికులకు యాజమాన్యం కు కృతజ్ఞతలు



-యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో శుక్రవారం థర్మో కేబుల్ కంపెనీలో యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు థర్మో కేబుల్ యాజమాన్యాన్ని, కార్మికులను కలసి ఈ నెల 13 న జరిగిన పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలుపుకోసం పెద్ద ఎత్తున సహకరించినందున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలువబోతున్నదని నాగరాజు యాజమాన్యానికి కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం వలన పార్లమెంటులో కార్మికుల పక్షాన మాట్లాడుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం థర్మో కేబుల్ కంపెనీలో జరిగింది.

ఈ కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్ వర్మ జిఎం రిషి కుమార్ హెచ్ ఆర్ మనోహర్ హెగ్డే, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఫిలిప్స్ జనరల్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## డిండి గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ



ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి దినేష్

ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆద్వర్యంలో డిండి గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ ఎల్లవేళలా విద్యార్థులకు, యువతకు అందుబాటులో ఉంటామని యువత క్రీడల్లో రాణించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బాధమోని శ్రీనివాస్ గౌడ్ ,డిండి మాజీ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, ఎస్సీ సెల్ అద్యక్షులు అవుట మల్లేష్, కాంగ్రెస్ నాయకులు కలిం, సీపీఐ నాయకులు గోవర్ధన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,వావిళ్ళ బాలరాజు, జంతుక రేణయ్య , అనేశ్,అరవింద్, చిరంజీవి , సైదులు , కార్తీక్, శివ,రాంబాబు,శ్రీకాంత్, రమేష్, అనిల్,మహేష్,రోహిత్,హరీష్, అజేష్, పి.అనిల్,అంజి , రాకేష్, పరమేష్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి ::



ములుగు జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

ప్రజా గొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు మే 17 : జిల్లాలోని అన్ని అమ్మ ఆదర్శ పాఠశాల లలో అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ , ఆర్ డి ఎ శ్రీనివాస్ కుమార్ తో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పనుల పురోగతి పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గుర్తించబడిన ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం,విద్యుత్, సుందరీకరణ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకూడదని గుర్తించబడిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండలాల ఎంపీడీవో లు, మండలాల ప్రత్యేక అధికారులు, ఏపియమ్ లు, ఏ ఈ లు, యం ఈ ఓ లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఊరట..

'క్షణ క్షణం మారుతున్న లోకాన్ని / సరిగా అర్థం చేసుకున్న వాళ్లంతా/ పేద ప్రజల పక్షం వహించడమే/ పెద్ద అపరాధమై పోయింది' అని బాధపడ్డాడు మహాకవి. నేడు న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్ వ్యవస్థాపక సంపాదకులు ప్రబీర్ పుర్కాయస్థ విషయంలో అదే జరిగింది. దానినే తాజాగా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. 'ఉపా' కేసు బనాయించి సరైన ఆధారాలు చూపడంలో విఫలమాయ్యా రంటూ పోలీసులకు న్యాయస్థానం తలంటు పోసింది.




'క్షణ క్షణం మారుతున్న లోకాన్ని / సరిగా అర్థం చేసుకున్న వాళ్లంతా/ పేద ప్రజల పక్షం వహించడమే/ పెద్ద అపరాధమై పోయింది' అని బాధపడ్డాడు మహాకవి. నేడు న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్ వ్యవస్థాపక సంపాదకులు ప్రబీర్ పుర్కాయస్థ విషయంలో అదే జరిగింది. దానినే తాజాగా సుప్రీంకోర్టు తప్పుపట్టింది. 'ఉపా' కేసు బనాయించి సరైన ఆధారాలు చూపడంలో విఫలమాయ్యా రంటూ పోలీసులకు న్యాయస్థానం తలంటు పోసింది. అరెస్టు చెల్లదని స్పష్టమైన తీర్పునిచ్చింది. మార్చిలో ప్రొఫెసర్ సాయిబాబాకు బెయిల్ ఇచ్చినప్పుడు, నిన్న ప్రబీర్‌కు బెయిల్ ఇచ్చే సందర్భంలోనూ సర్వోన్నత న్యాయస్థానం రిమాండ్ కాపీని అందించకుండా వారి హక్కులను హరించడానికి మీరెవరంటూ పోలీసులకు గట్టిగా అక్షింతలు వేసింది. ఏడు నెలల నిర్బంధం తరువాత సుప్రీంకోర్టు చొరవతో ప్రబీర్ పుర్కాయస్థ బుధవారం విడుదల కావడం హర్షించదగ్గ పరిణామం.

అరెస్టుకు కారణాలేమిటో పోలీసులు రాతపూర్వకంగా నిందితులకు తెలపాల్సిందేనని గతంలో పంకజ్ బన్సాల్ కేసులో గీసిన గీతలు ఈ కేసుకూ వర్తిస్తాయని న్యాయస్థానం స్పష్టంచేసింది. సహజ న్యాయసూత్రాల ఉల్లంఘనపైనా ద్విసభ్య ధర్మాసనం నిప్పులు చెరిగింది. ఈ తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు కాగా, ప్రజాస్వామ్య వాదులకు గొప్ప ఊరట. మనీ లాండరింగ్ కేసులో నిందితులను ఏకపక్షంగా, ఎడాపెడా అరెస్టు చేయకుండా ఈడీపై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించింది. ఈడీ అధికారాలకు కళ్లెం వేస్తూ, అరెస్టుకు న్యాయస్థానం అనుమతి తప్పనిసరి అని గురువారం స్పష్టం చేసింది.

ఢిల్లీలో సిఎఎ వ్యతిరేక ఆందోళన వార్తలను, రైతుల ఉద్యమం విశేషాలను 'న్యూస్‌క్లిక్' నిరంతరంగా ప్రచురించింది. అధికార శ్రేణులకు మింగుడుపడని మరెన్నో అంశాల్ని వెలుగులోకి తెచ్చింది. దీంతో అధికారపార్టీ ప్రబీర్‌పై కక్ష కట్టింది. ఢిల్లీ ప్రత్యేక పోలీసు విభాగాన్ని గతేడాది అక్టోబర్ 3న సోదాలకు పంపింది. చైనా ప్రభుత్వం డబ్బుతో ఈ ఉద్యమాలకు దోహదం చేస్తున్నారని 'న్యూయార్క్ టైమ్స్'లో అదే ఏడాది ఆగస్టులో ప్రచురించబడ్డ తలాతోకా లేని కల్పిత కథనాన్ని ఊతంగా చేసుకొని, కుట్ర కథనాన్ని అల్లింది. ఇలా చెప్పుకుంటూ పోతే జర్నలిస్టులపై డజన్ల కొద్దీ కేసులను ఉదహరించ వచ్చు.

ప్రజాపక్షం వహించే జర్నలిజాన్ని నియంత్రించడానికే ప్రభుత్వాలు ఈ చట్టాలను ఉపయోగిస్తున్నాయని ఇది స్పష్టంగా సూచిస్తోంది. ఈ నేపథ్యంలో పత్రికా స్వేచ్ఛ కోసం, నిజమైన జర్నలిజం కోసం పాత్రికేయ సమాజం మాత్రమే కాదు, పౌరసమాజమూ సమాయత్తం కావాలి. అలా చేయడంలో మనం విఫలమైతే, ప్రజాస్వామ్య సౌధమైన నాలుగోస్తంభం కూలిపోతుంది. సత్యాన్ని పలికితే అబద్దానికి కంటగింపు కలుగుతుందని చెప్పడానికి ఇదో తాజా ఉదాహరణ.

2014 నుంచి ఏడేళ్లలో 10,552 మందిపై 'ఉపా' కేసులు నమోదైతే, నేరాభియోగాలు రుజువైంది కేవలం 253 మందిపైనేనంటే- కర్కశ చట్టం ఎంత దారుణంగా దుర్వినియోగమవుతోందో వేరే దృష్టాంతాలు అక్కరలేదు. అసలు అభియోగాలే లేకుండా ఎందరో జైళ్లలో మగ్గుతున్నారు. బ్రిటిష్ పాలకులు డిఫెన్స్ ఆఫ్ ఇండియా రెగ్యులేషన్ చట్టం-1915 తేస్తే.. నాటి ఎమర్జెటన్సీలో నాసాలు, మీసాలు వచ్చాయి. నేటి మోడీ ప్రజాస్వామ్యంలో 'ఉపా'లు విజృంభిస్తున్నాయి. మలయాళ వార్తాఛానల్ 'మీడియా వన్' కేసులోనూ తగిన ఆధారాలు లేకుండా జాతీయ భద్రత ముసుగులో ప్రజాహక్కుల్ని ఎవరూ కాలరాయలేరని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ప్రాథమిక హక్కులే వట్టిపోతే నియంతృత్వానికి కోరలు మొలుస్తాయి. అందుకు అవకాశం కల్పిస్తున్న 'ఉపా'ను వదిలించుకోవడం ప్రజాస్వామ్య మనుగడకే తక్షణావసరం.

ప్రజాస్వామ్య సూత్రాలనూ, పార్లమెంటరీ నియమాలనూ తుంగలో తొక్కి తెచ్చిన వ్యవసాయ చట్టాలు, లేబర్ కోడ్‌ల వెనుక దాగిన వాస్తవాలను వెలుగులోకి తెచ్చినందుకే 'న్యూస్‌క్లిక్'పై ఈ నిర్బంధం. లేదంటే, ఇటు ప్రజలనూ, అటు పార్లమెంటునూ విశ్వాసంలోకి తీసుకోకుండా ఏకపక్షంగా దోపిడీదారుల కొమ్ముగాస్తున్న ఈ ప్రభుత్వ తీరు దేనికి సంకేతం..? మనకు మన రాజ్యాంగం హామీ ఇచ్చిన అతి ముఖ్యమైన హక్కు అసమ్మతి హక్కు. ఒక వ్యక్తి చట్టాన్ని ఉల్లంఘించనంతవరకూ, కలహాలను రేకెత్తించనంతవరకూ, తన భిన్నమైన, తాను నమ్ముతున్న అభిప్రాయాన్ని ప్రచారం చేయడానికీ, దానికి మద్దతు కూడగట్టడానికీ అతనికి హక్కు ఉంది. కానీ ఆచరణలో ఈ హక్కు దిక్కులేనిదైన వాస్తవాన్ని మనం చూస్తున్నాం. నేడు దేశంలో ప్రజాప్రతినిధులకే దిక్కులేకుంటే ఇక సాధారణ పౌరులకు ఎక్కడుంటుంది? అందుకే ఈ హక్కు కోసం కొన్ని దేహాలు నెత్తుటి మడుగుల్లో తేలియాడు తున్నాయి%ౌ% మరికొన్ని ప్రాణాలు చెరసాలల్లో మగ్గుతున్నాయి%ౌ% మన ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏం కావాలి..? దేశం అప్రమత్తం కావడానికి ఇంతకుమించిన హెచ్చరికలేం కావాలి?